# దివ్యాంగుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా..



16లో...

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**క్రీడలతోనే దివ్యాంగుల్లో మానసిక ధైర్యం పెంపొందుతుంది**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

ప్రభాతవార్త ప్రతినిధి -జయశంకర్ భూపాలపల్లి

దివ్యాంగుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 19, డిసెంబర్ 2023 16 పేజీలు


## ప్రజా పాలనలో.......
# పారదర్శకత

2 పేజీలో...

**హామీల అమలులో సీఎం రేవంత్ మార్క్**

**పది ఎకరాలకే రైతుబంధు**



- నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీపై కసరత్తు
- ఓరుగల్లుపై మంత్రులు, ఎమ్మెల్యేల ఫోకస్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణలో నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను పరిపాలనలో పారదర్శకతను పాటిస్తూ హామీల అమలు కోసం తనదైన శైలిలో సీఎం రేవంత్ మార్క్ చూపిస్తున్నారు. ఎదిగిన కొద్ది ఒదగమనే సినిమా పాటను తలపిస్తూ ప్రజాస్వామ్య పరిపాలన కోసం తానో మెట్టు దిగుతూ ప్రజావాణి ద్వారా ప్రజాపాలన అందిస్తామన్న మాటను నిజం చేస్తూ ప్రజా వాణిలాగే గ్రామాలలో సైతం గ్రామ సభలు నిర్వహించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రులను ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను అధికారులను ఆదేశించారు. శ్రీమతి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమల్లోకి తీసుకొచ్చారు. మిగతా నాలుగు గ్యారంటీలు వంద రోజుల్లోనే పూర్తి చేస్తుందన్న విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించడంలో సీఎం రేవంత్ విజయం సాధించారని రాజకీయ పరిశీలకులు సైతం బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఆరు గ్యారంటీలే కాకుండా ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైన నిరుద్యోగ బృతి రెండు లక్షల రైతు రుణమాఫి అమలు కోసం కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా రైతు బందులో మార్పులు తీసుకు రావడానికి అటు అధికారులతో

ఇటు సహచర మంత్రులతో సీఎం రేవంత్ సమాలోచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సరిదిద్దడం కోసం ధరణి స్థానంలోనే భూమాత అనే పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు మేలు జరిగే విధంగా చేయాలని నిపుణులతో సహచర మంత్రులతో సీఎం రేవంత్ చర్చిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం సాగుభూమి 50 లక్షల పైచిలుకు ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా చిన్న సన్నకారు రైతులు, వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు, రైతుబంధు అమలు చేసిన విషయం విధీతమే కాగా ఈ రైతుబందుపై కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో అనేక విమర్శలు వచ్చాయి. కోటి ఎకరాలు మాత్రమే సన్న చిన్న మధ్యతరగతి రైతులు భూములను పండిస్తూ సాగు చేస్తున్నారని, కోటి ఎకరాలలో 94 శాతం రైతులు ఉన్నట్లు కేవలం ఆరు శాతం మంది చేతుల్లోను సుమారు 50 లక్షల ఎకరాల పూచిలుకు భూములు ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. కాగా ఈ భూములు ఒక్కొక్కరి పేరు మీద వందల ఎకరాల భూమిని బినామీ పేర్లమీద రైతు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉన్నట్లు వెల్లడి అవుతుంది. ఇందులో సాగు భూమిగాక బీడు భూములు గుట్టస్థలాలు, వెంచర్ల స్థలాలు, ఫ్లాట్ల స్థలాలు సైతం ఉన్నట్లు ఎన్నో విమ ర్శలు వచ్చిన...





## మళ్లీ కరోనా...

2లో..

# కలకలం



- కేరళలో విజృంభిస్తున్న కరోనా
- అప్రమత్తమైన కేంద్రం
- జాగ్రత్తలు పాటించాలని రాష్ట్రాలకు ఆదేశాలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

గత రెండు పర్యాయాలు ప్రపంచాన్ని గడ గడలాడించిన కరోనా మహమ్మారి మారణ ఖాండకు మరువక ముందే కొద్ది కొద్దిగా విజృం బిస్తూ ప్రాణాలను హరిస్తున్న సంఘటనలతో కేంద్ర ప్రభుత్వం అప్ర మత్తమైంది. గత రెండు పర్యాయాలు కరోనా మహమ్మారితో ప్రపంచం అల్ల కల్లోలం అయిన విషయం విధీతమే కరోనా మహమ్మారి వివిధ రకాల వేరియంట్‌లతో విజృంభిస్తూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొనడంతో పాటు ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమై ప్రపం చానికి వణికస్తున్న కరోనా ఇక రాదు లేదనుకున్న సమయంలోనే పక్క రాష్ట్రమైన కేరళలో కేసులు పెరగడం కరోనాతో మృత్యువాత పడటంతో దేశంలోని రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేష్ తెలంగా ణను కేంద్రం అలర్ట్ చేసింది. గతంలో పాటించిన కరోనా నియమాలను ప్రజలు పాటించాలని కరోనా సూచనలు కనిపిస్తే అర్టిఫిషియల్ టెస్టులు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రజలు ఎవరికి వారే మాస్కులు ధరించి సానిటైజర్‌తో తమను తాము



## క్రిస్మస్ పండుగకు....
# ఏర్పాట్లు

వివరాలు 8లో..

- జిల్లా కలెక్టర్‌సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

క్రిస్మస్ పండుగకు ఏర్పాట్లు నిర్వ హిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని మూడు నియోజక వర్గాల క్రైస్తవ ప్రతినిధులు, రెవెన్యూ డివిజనల్ అధి కారులు, సంబం ధిత అధి కారులతో పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల



# ప్రజా పాలనలో పారదర్శకత

**మొదటి పేజీ తరువాయి :**

ఎన్నో విమర్శలు వచ్చిన విషయం విధీతమే. అందుకే రైతుబంధు పథకంలో మార్పు తీసుకురావాలనే సీఎం రేవంత్ ప్రభుత్వం యోచిస్తుంది. ఇందుకు మార్గ దర్శకాలను తయారు చేయాలని అధికారులను సైతం సీఎం ఆదేశించారు. పది ఎకరాలకు పరిమితం చేసినట్లయితే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా ఉంటుందని యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. నేడో రేపో రైతుబందులో మార్పులు తీసుకొచ్చి పది ఎకరాలకు పరిమితం అయ్యే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు వినికిడి. పరిపాలనపై పట్టు కోసం రేవంత్ ప్రజాస్వామ్య బద్దంగా మేదావుల, నిపుణుల, సహచర మంత్రుల ఆలోచనలతో ముందుకు సాగుతున్నట్లు స్పష్టంఅవుతుంది.

**-ఓరుగల్లుపై మంత్రులు, ఎమ్మెల్యేల ఫోకస్....**

కాగా సీఎం రేవంత్ ఆదేశాలతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో పరిపాలన పారదర్శకత ఉండేవిధంగా అన్నిశాఖల అధికారులతో రివ్యూలు నిర్వహిస్తూ ప్రజాభిమానాన్ని చురగొనుటకు ఫోకస్ పెట్టారు.



అందులో భాగంగానే హైదరా బాద్‌లో మంత్రులు తమ శాఖలపై రాష్ట్ర అధికారులతో రివ్యూ లు నిర్వహించగా ఇటీ వలనే రెండు మూడు రోజులు అధికార పార్టీ ఎమ్మెల్యేలందరు తమ తమ నియోజకవర్గాలలో ప్రతి శాఖల అధికారులతో క్యాంపు కార్యాలయాల్లో రివ్యూలు పెట్టి సమీక్షలు జరిపారు. కాగా అసెంబ్లీ సమావేశాల అనంతరం ఓరుగల్లు ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై పూర్తి సమయాన్ని కేటాయిస్తూ కాంగ్రెస్, ప్రభుత్వం చేపట్టబోయే అమలు చేసేటువంటి పథకాలు, అభివృద్ధిపై సీఎం రేవంత్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం వలన కాకుండా ప్రజా పాలన అందించాలనే అది ప్రజాస్వామిక బద్దంగా ఉండాలనే ప్రణాళికలు రచిస్తున్నారు.

**-భూకబ్జాలపై ప్రత్యేక ఫోకస్...**

కాగా గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనతో ఖాళీ స్థలాలు ప్రభుత్వ అసైన్డు భూములు, గుట్టలు సైతం వదలకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు భూమాఫియాగా ఏర్పడి దందాలకు సెటిల్మెంట్లకు కోట్లు గడించారనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఓరుగల్లు నగరంలో కోట్ల రూపాయల విలువైన భూములను కబ్జా చేయడమే కాకుండా ప్రైవేటు వ్యక్తుల స్థలాలను ప్లాట్లను సైతం ఆక్రమించుకున్నా ఘటనలు నగరంలో కోకొల్లలు అందులో భాగంగానే ట్రైసిటిలో ఎలాంటి భూకబ్జాలకు తావు లేకుండా పరిపాలన అందించాలని సీఎం రేవంత్ మంత్రులను, ఎమ్మెల్యేలను ఆదేశించినట్లు తెలిసింది. అందులో భాగంగానే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పత్రికా ముఖంగా కబ్జాదారులకు నెలరోజులు సమయం ఇచ్చి ఆక్రమించిన భూములను వదిలివేయాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించిన విషయం విధీతమే. మరి ఓరుగల్లులో పరిపాలన ఏవిధంగా జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# కళ తప్పిన మండల అభివృద్ధి కార్యాలయం

**-ఒకప్పుడు రద్దీగాఉండే కార్యాలయం నేడు విల విల**

**-ఎస్సీ, బీసీ, మైనార్టీల సప్పిడీ, స్వయం ఉపాధి, బ్యాంక్ స్కీంల కోసం పెట్టిన పేరు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ఉన్న అభివృద్ధి కార్యాలయం 2000 నుండి 2009 వరకు పలు కార్పొరేషన్ స్కీములతో అభివృద్ధి పదములో ఉన్న అభివృద్ధి కార్యాలయం నేడు విల విల లాడుతుంది. కార్యాలయంలో ఎంపీడీఓ, ఈవోఆర్డి, సూపర్డెంట్ సీనియర్, జూనియర్ తప్ప మిగిలిన వారు ఎవ్వరు కనిపించారు. కని పెంచిన సరైన టెంకు రారు కార్యాలయంలో పెరికె అభివృద్ధి కార్యాలయము అయినప్పటికీ అధికారులు కనిపించారు. ఫించన్ల కోసం ఎవ్వరో ఒక్కరూ వచ్చిన టైంకు అధికారులు రారు. ఒకప్పుడు ఎస్సీ, బీసీ, మైనార్టీల స్కీమ్ పడితే అప్లై చేసుకున్న మళ్ళీ పిలిస్తే అధికారులు



ఎవ్వరూ ఉండరు. మండలంలో తహసిల్దార్ ఎంపీడీఓ కార్యాలయాలు ఉన్న ప్పటటికీ తహసిల్దార్ కార్యా లయంలో విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ తహసిల్దార్ కార్యాలయం ప్రజలకు, రైతులకు పనులు చెయ్య డంలో జాప్యం చూపుతుంటారు. ప్రభు త్వాలు ప్రజా సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖలు ఉద్యోఆలు ఉన్నప్పటికీ ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడే వారు ఎవ్వరూ లేరు మిషిన్ భగీరథ, మిషిన్ కాకతీయ, పంచాయతీ రాజ్ శాఖ ఏఈలు, డీఈ కొన్ని సందర్భాల్లో కార్యాలయానికి రావాలిసి ఉండగా నెలలు గడీసిన అధికారులు ఎవ్వరూ రారు. ప్రభుత్వం సంబంధిత అధికారులు ప్రభుత్వ కార్యాలయాపై దృష్టి సారించాలని పలువురు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-సఖి నిర్వహకురాలు శ్రీదేవి**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:




దామెర, ఎల్కతుర్తి చింతలపల్లి గ్రామాల్లో సీసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సఖి సెంటర్‌లో అవగా హన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ.. సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించి ఐదు రకాల సేవలను గురించి తెలిపారు. ఈ యొక్క నిర్వహణ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, కౌన్సిలింగ్ సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి న్యాయ సహాయం, ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి మహిళలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే గృహ హింస, లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. హరిత మాట్లాడుతూ.. సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తారని, సమస్య ఉన్నప్పుడు 181 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అన్నారు. 08702452112 నెంబర్‌కి కాల్ చేయడం ద్వారా సహాయ బాధిత మహిళలకు సహాయం అందించబడుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌తో పాటు గ్రూప్ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## జోన్ లెవెల్ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

కొత్త కొండలో జూన్ లెవెల్ కబడ్డీ సీనియర్ పురుషుల క్రీడాకారులు జోన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. శనివారం జోన్ క్రీడాకారుల సెలక్షన్స్ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. జోన్ లెవెల్ పురుషుల సెలక్షన్స్ కొత్తకొండ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించగా 40 మంది కబడ్డీ క్రీడాకారులు హాజరు కాగా వీరిలో 12 మంది క్రీడాకారులు అత్యుత్తమ క్రీడా ప్రదర్శించడంతో ఎంపికయ్యారని, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24న హన్మకొండ జైనస్ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్ జోనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సంపత్ రావు, కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎలకపల్లి శ్రీనివాస్, కార్యదర్శి పి.సునీల్ కుమార్, అజ్మీర సర్దార్, కృష్ణమూర్తి, మల్లేశం, రాణి, స్టాలిన్, బేగ్ వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, ఉమా, శ్రీకాంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ కరోనా కలకలం

**మొదటి పేజీ తరువాయి :**

ధరించి సానిటైజర్‌తో తమను తాము రక్షించుకోవాలని ఇతర విదేశాల నుండి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వారిపై కూడా దృష్టి సారించాలని కేంద్రం రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చింది. కాగా కరోనా మహమ్మారి నుండి ఇప్పుడిప్పుడే కోల్కొంటున్న మానవ సమాజానికి మరో ముప్పు పొంచి ఉందా అనే సందేహాలు ప్రజలు వెలిబుచ్చుతున్నారు. కేరళలో జరుగుతున్న పరిణామాలను కేంద్రం నిషితంగా పరిశీలిస్తూ ప్రజలు అలర్ట్‌గా ఉండాలని సూచిస్తుంది. ఇప్పటికే కరోనా భారిన పడి కుటుంబాలకు కుటుంబాలే మృత్యువాత పడటమే కాకుండా ఆర్థిక పరిస్థితి దిగజారడానికి కరోనా మహమ్మారి తలపెట్టిన ప్రమాదం అంతా ఇంతా కాదు. కాగా ప్రభుత్వాలు సైతం అలర్ట్ అయి ప్రజలు కరోనా భారిన పడకుండా పలు సూచనలు చేయాలని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఇనుకొండ వెంకట్ రెడ్డి

*మహాముత్తారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని స్తంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన జాడి నాగారం మల్లయ్య దశదిన కర్మలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈపరామర్శలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జాడీ రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి రాజేష్, సీనీయర్ నాయకులు తాటి లచ్చయ్య, బౌతు రాజయ్య, చంద్రగిరి బొందయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జాడి లింగమూర్తి, భోగం సూరి, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్‌బాబు

*కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వాగతం పలికారు. శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ముర్ము హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి చేరుకోగా వారికి పూలబోకే, శాలువాను అందజేసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఘన స్వాగతం పలికారు. వారితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి ధనసరి సీతక్క తదితరులు ఉన్నారు.

## జయముఖిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

*చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. కళాశాల బిఫార్మసి విద్యార్థుల మధ్య ఏర్పాటు చేసిన ఈ పోటీలను కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడలు శారీరక మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. అంతేగాక ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

**దుగ్గొండి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే పిల్లలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



సిహెచ్‌వో సలోమి, హెచ్ఇవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎం రజిత, సునిత, జయలక్ష్మి, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖోఖోలో రాష్ట్ర స్థాయికి మల్లంపల్లి విద్యార్థి ఎంపిక

**దుగ్గొండి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థిని ఎన్.శివాణి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి పాఠశాలలో సోమవారం విద్యార్థిని ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ స్వప్న మాట్లాడుతూ ఈ నెల 3న ధర్మారం హైస్కూల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14



సంవత్సరాల బాలబాలికల ఖోఖో పోటీలలో శివాని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఖోఖక్ష పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 20, 21, 22 తేదిలలో హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొంటాం న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లా సం శారీరక దారుఢ్యం పెంపొం దిస్తుందన్నారు. క్రీడలు భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. క్రమశిక్షణతో ఆటలు ఆడితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రమేష్, పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్, ఉపాధ్యాయులు రావుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లందాసు నిశాంత్‌కి నివాళ్లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వాళ్ళందాసి నిశాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహముపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిలీక ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, కాంగ్రెస్ మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పొలిశెట్టి భాను, ఈదునూరి దిలీప్, రామాపురపు రాము, జన్ను రవి తదితరులు నిశాంత్‌కి నివాళ్లర్పించారు.

# ఎమ్మెల్యేను కలిసిన మున్నూరుకాపు సంఘం బాధ్యులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మున్నూరుకాపు సంఘం బాధ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు మారెల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో నర్సంపేటలకు వెళ్లి ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సంఘం అభివృద్ధి సభ్యుల సంక్షేమానికి తమవంతు సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేను విన్నవించుకున్నారు. వీరి వెంట సంఘం బాధ్యులు దొడ్ల నర్సయ్య, మారెల్లి నర్సయ్య, బండి సదయ్య, తోట రాము, బండి చంద్రమౌళి, వల్ల సదానందం, తోట రవిబాబు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన నెక్కొండ మండల మడిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి మాజీ జడ్పిటిసి తేజావత్ బాలు నాయక్ సతీమణి తేజావత్ బాజీ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, చల్ల చెన్నకేశవరెడ్డి, దోనికెల సారంగపాణి, గుంటుక సోమయ్య, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్లర్ బాధ్యులు తదితరులు ఉన్నారు.

# ఎస్ఐని కలిసిన అక్కల్‌చెడ కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం నూతన ఎస్ఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవలే నూతన ఎస్ఐగా శ్రీనివాస్ చెన్నారావుపేటకు బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. కాగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్ననాయక్, నాయకులు తూటి రమేష్, భూక్య సురేష్, ఎస్‌కే ఖయాజ్, బోనగిరి సారయ్య, లావుడ్య వెంకన్న, వీరు, తదితరులు ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**మహాముత్తారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన కొడారి రజనీకాంత్(19) అనే యువకుడు అప్పుల బాధ భరించలేక గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి కొడారి పెద్ద రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహాముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి కిషన్‌రావు పల్లె నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న కాగితపు లక్ష్మణ్, అతని తల్లి కాగితపు వినోద గ్రామ శివారులో వాహనం అదుపుతప్పి కిందపడడంతో లక్ష్మణ్, వినోదాలకు తీవ్రగాయాల పాలైనారు. వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా క్షతగాత్రులను పరిశీలించిన వైద్యాధికారి డాక్టర్ రాజు ఇరువురికి కాలు విరిగిందని నిర్ధారించారు. ప్రాథమిక చికిత్స అనంతరం 108వాహనంలో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

## నేడు సాయిబాబా మందిరంలో వార్షికోత్సవ పూజలు

**గణపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గంద్ర సత్య నారాయణ రావు పద్మ దంపతులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ఉదయం ఐదు గంటలకు కాకడ హారతి, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామార్చన సహస్రనామ అర్చనలు. 12గంటలకు మధ్యాహ్న హారతి, ఆలయంలో అయ్యప్ప స్వాములకు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. ఆలయ వార్షికోత్సవ పూజ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టిప్పర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్సై



**మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన టిప్పర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అయిత సంపత్ రెడ్డి, కోశాధికారి అజ్మీర రవి నాయక్ మాట్లాడారు. స్థానిక టిప్పర్ యాజమానుల హక్కుల కోసం సంఘం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి, సర్పంచ్‌లు సిద్ధి లింగమూర్తి, శనిగరం రమేష్, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శీలం లక్ష్మయ్య, అవిర్నేనని రూపేష్ రావు, అవిర్నేని ప్రకాష్ రావు, గిరినేని రాజేశ్వర్ రావు, ఎండి తాజోద్దిన్, లారీ యాజమానులు పాల్గొన్నారు.

# 'మొక్కవోనీ దీక్షతో ముందడుగు వేస్తూ..'

**-కరుడుగట్టిన కాంగ్రెస్ వాది..అలుపెరుగని బాటసారి.. -కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మేడిశెట్టి మొగిలి**



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
అధికారంలో ఉన్న..లేకున్నా అనునిత్యం పార్టీ కోసం పనిచేస్తున్న కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, పార్టీలో పదవి ఉన్నా లేకున్నా సగటు కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న నాయకుడు అతనే మండలంలోని రంగపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మేడిశెట్టి మొగిలి. 2001లో కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామంలో పార్టీ పటిష్టతకు కృషి చేయగా, తన సేవలను గుర్తించిన అధిష్టానం గ్రామ పార్టీ అధ్యక్షులుగా రెండు సార్లు నియమించింది. దీంతో మరింత రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధిలో క్రీయాశీలక పాత్ర పోషించాడు. మండల స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని తనదైన శైలీలో ముందుకు పోతూ పార్టీ ఏకార్యక్రమం చేపట్టినా ముందుండి విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్రను పోషించాడు.

**-సొసైటీ డైరెక్టర్‌గా పోటీ..**

కాంగ్రెస్ పార్టీకి అప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయ ప్రతికూలతలు ఉన్నా పార్టీని బ్రతికించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నుండి సొసైటీ డైరెక్టర్‌గా పోటీ చేసి అతి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన, ఎక్కడ వెనుకడుగు వేయకుండా, పార్టీని కాపాడుకుంటూ, కార్యకర్తల్లో ఉత్సాహం పట్టుసడలకుండ, తనతో పనిచేసే తోటివారితో ఉమ్మడిగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ, ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ మార్క్ కనపడేలా ప్రణాళికలు తయారు చేస్తూ పార్టీని కార్యకర్తలు వదిలిపోకుండా చర్యలు చేపడుతూ ముందుకు సాగాడు.

**-కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా..**

కాంగ్రెస్ పార్టీని యోధానుయోధులు వదిలిపోతున్న వేళా పార్టీలోనే కొనసాగుతూ ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా, మొక్కఓనీ ధీక్షతో ముందడుగు వేస్తూ, పార్టీనే నమ్ముకొని నడక కొనసాగిస్తూ, నరనరాన కాంగ్రెస్ వాదాన్ని నింపుకొని, కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని నింపుతూ అలుపెరుగని బాటసారిలాగా నిత్యనూతన ఉత్తేజాన్ని నింపుకొని, కాంగ్రెస్ వాదాన్ని ప్రజల్లో బలంగా వినిపించే విధంగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధిలో క్రీయాశీల పాత్ర పోషించాడు.

**-గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం..**

పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న మొగిలి సేవలను గుర్తించిన అధిష్టానం మండల పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. దీంతో మరింత రెట్టింపైన ఉత్సాహంతో మండల వ్యాప్తంగా తనకున్న పరిచయాలతో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూ తన మార్కుతో పార్టీనీ అన్ని వర్గాలకూ దగ్గరికి చేయడంలో సఫలీకృతమయ్యాడు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం అవిశ్రాంతంగా భగీరథ ప్రయత్నం చేశాడు. ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు గెలువడం, పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. ఇలాంటి నాయకులను పార్టీ అధిష్టానం గుర్తించి వారి సేవలను మరింత వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.




# 'వార్త' కథనానికి స్పందన



**కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో కబ్జాకోరల్లో సాకికుంట చెరువు అనే శీర్షికన ప్రచురితమైన 'వార్త' కథనానికి సోమవారం మహదేవపూర్ తహశీల్దార్ లక్ష్మీరాజయ్య స్పందించారు. కాగా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ, ఇరిగేషన్ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహిస్తామని అందాక సర్వేనంబర్ 141లోని సాకికుంట చెరువులో ఎలాంటి పనులు చేపట్టిన శాఖపరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..

**తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుర్రాల రవీందర్ డిమాండ్**



**కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుర్రాల రవీందర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. గతంలో కూడా ఇదే ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించి నటువంటి సంఘటనలు ఎన్నో ఉన్నప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులని నియమించాలని, ఈసంఘటనపై సస్పెండ్ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నంలో ట్రైబల్ వేల్ఫేర్ అధికారులు ఉన్నారని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిపై కేసు పెట్టకుంటే రాష్ట్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ నాయకులు పీక కిరణ్ కుమార్, విద్యార్థి సంఘం నాయకురాలు ఆకుల లలిత, బాపు తదితరులు పాల్గొన్నారు.

# తాయో సీడ్స్‌తో అధిక దిగుబడులు సాధించవచ్చు..

**-కంపనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు**



**రేగొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
తాయో సీడ్స్ వారి టిఎస్-063 మిరపరకంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని కంపనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాల రావు అన్నారు. రేగొండ మండలకేంద్రంలోని తూముల సదయ్య రైతు మిరప తోటలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. టిఎస్063 హైబ్రిడ్ సన్నరకం మిరపను ప్రజలు క్షేత్రాన్ని చూడడానికి చుటుప్పక్కల నుండి తరలివచ్చారు. మిరప తోటను సందర్శించిన రైతులు తోటలో వచ్చిన అధిక దిగుబడిని చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈసందర్భంగా రైతులతో కంపనీ ప్రతినిధి ఆర్ఎం వేణుగోపాలరావు, టిఎస్ ఎం చెన్న శ్రీధర్ మాట్లాడారు. ప్రస్తుత క్లిష్ట వాతావరణ పరిస్తితులను తట్టుకొని కొమ్మ ఎండు, వేరుకొల్లు, తెగుళ్లను తట్టుకొని ఎలాంటి ముడత వైరస్ లేకుండా మిరప చేను అధిక దిగుబడిని ఇస్తుందని చెప్పారు. గుబ్బనల్లి పలు రకాల తెగుళ్లను కూడా తట్టుకొని ఎకరానికి 35క్వింటాళ్ల దిగుబడిని అందిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ కృష్ణ, కంపనీ ప్రతినిధి రాజు, రమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న జగన్ నాయక్

**-మంత్రి చేతుల మీదుగా అజీమ్ ఖాన్‌కు స్కూటీ బహుమతి**



**మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ జగన్ నాయక్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 30వేల మెజారిటీ వస్తే మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అజీమ్ ఖాన్‌కు సంతోషంగా బహుమతి ఇస్తానని ప్రకటించారు. అన్నమాట ప్రకారంగా సోమవారం మంథనిలో ఐటీ పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అజీమ్‌ఖాన్‌కు రూ.80వేల విలువ గల స్కూటీని బహుమతిగా అందజేశారు. ఈసందర్భంగా జగన్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి, దుద్దిళ్ల కుటుంబానికి శ్రీపాదరావు కాలం నుండి నేటి వరకు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న అజీమ్ ఖాన్‌కు బహుమతి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# ఆలయంలో సుబ్రహ్మాణ్య షష్టి పూజలు



**కాళేశ్వరం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రహ్మాణ్య స్వామి వారి ఆలయం లో సోమవారం సుబ్రహ్మాణ్య షష్టి పూజలు నిర్వహించారు. ప్రధాన పూ జారి త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో వేదపండితులతో ఉదయం శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మాణ్య స్వామి వారికి అభిషేకం, వెండి కవచ అలంకరణ అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎస్.మహేష్, ధర్మకర్తలు కామిడి రాంరెడ్డి, అడప సమ్మయ్య, శ్యాంసుందర్ దేవుడా, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్థులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన తాడిచర్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెలమలపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. కొను గోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ మల్క రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరనేని రాజేశ్వరరావు, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సంఘం ఏర్పాటు..

**-అధ్యక్షునిగా మాటూరి సమ్మయ్య**



**కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
కాటారం మండలంలోని కొత్తపల్లి సుందర్‌రాజుపేట గ్రామంలో సోమవారం మత్స్య పారిశ్రామిక సంఘం లిమిటెడ్, కొత్తపల్లి కె-392 ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా రాజు హాజరై నిర్వహించగా, ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అధ్యక్షునిగా మాటూరి సమ్మయ్య, ఉపాధ్యక్షునిగా బోగిరి శివాజీ, కార్యదర్శిగా మొగుర్ల బద్రి, డైరెక్టర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలను ఏకగ్రీవం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# హసన్ పర్తిలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**-ఎమ్మెల్యే నాగరాజుకు ఘన స్వాగతం**

**-ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం**

**-కబ్జా భూములపై ప్రత్యేక దృష్టి**

హసన్ పర్తి ప్రభాతవార్త:
ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో పెర్దన్నపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.ఆర్.నాగరాజు ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంతో పాటు సీతంపేట, పెంబర్తి, సీతానగరం, నాగారం గ్రామాలలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. మొదటగా హసన్ పర్తిలోని ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, వెంకటేశ్వరునికి మొక్కలు చెల్లించుకున్నాడు. కిడ్స్ కళాశాల క్రాస్ వద్ద ఎమ్మెల్యే నాగరాజుకు ఎర్రగట్టుగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి, తిరుపతి ఒకటో డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వరుని ఆశీస్సులతో రానున్న రోజుల్లో హసం పర్తి మండలాన్ని అన్ని విధులుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం హసన్ పర్తి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సుమారు 100 కిలోల పూలతో అంబేద్కర్ విగ్రహానికి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు నన్నెం శెట్టిస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ బల్సుకురి శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ జన్ను రవీందర్, అరెల్లి వెంకటస్వామి, గొర్రె కిరణ్, గొర్రె రమేష్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ తదితరులు ఎమ్మెల్యే నాగరాజును పూలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హసన్‌పర్తి ప్రజలు నిజమైన ప్రజాస్వామిక వాదులుగా ఎన్నికల్లో ప్రవర్తించి ఓటు విలువను తెలిపారని కితాబ్ ఇచ్చాడు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం సీతంపేట, గంటరుపల్లి, పెంబర్తి, సీతానగరం, నాగారం గ్రామాలలో విజయాత్ర చేపట్టి తనను గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, హనంకొండ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు వివాహ మందిరంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మండల ప్రజలతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే



నాగరాజును పుష్పగుచ్చాలతో శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా, తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు చెప్పుకునే విధంగా తమ తీర్పును ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమస్య పరిష్కారానికి అయిన తమ వద్దకు స్వేచ్ఛగా రావచ్చని, తాను కూడా సీఎం రేవంత్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ అనునత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నాడు. ఈ సన్మాన కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## షైన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :
నయీమ్ నగర్‌లోని షైన్ పాఠవాల విద్యార్తులు ఇస్పార్డ్ 2023-24 సంవత్సరానికి గాను ప్లాటినం జూబ్లీ హైస్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సైన్స్ పేర్‌లో షైన్ స్కూల్ విద్యార్థులు బి.మాధవ్, ఐ.వరుణ్ తేజ్‌లు శివకృష్ణ టీచర్ గైడ్ ఆధ్వర్యంలో క్లాత్ ప్రొటెక్టర్ ఫ్రమ్ రెయిన్ అనే అంశంపై ప్రాజెక్టును సమర్పించి రెండవ బహుమతి సీనియర్ విభాగంలో సాధించారు. ఈ పోటీలో బహుమతిగా నాలుగువేల రూపాయలు పొందారు. విద్యార్థులను షైన్‌స్కూల్ వ్యవస్థాపకులు ముగుల కుమార్ యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ కె.కవితా రాణి, ఉపాధ్యాయులు అభినందించారు.




# కేయూకు యు ఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :
కేయూ కీర్తి కిరీటంలో మరియొక మణిహారం చేరింది. 2023 యూఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ లో తెలంగాణ రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలబడింది. యూఐ గ్రీన్ మెట్రిక్లో ప్రపంచ స్థాయి యూనివర్శిటీలలో కేయూ విశ్వవిద్యాలయం 600వ స్థానంలో దేశంలోని విశ్వవిద్యాలయాల్లో 29వ స్థానంలో తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో మొదటిస్థానంలో తెలుగు రాష్ట్రాల విశ్వ విద్యాలయాలలో రెండవ స్థానంలో నిలబడి తన సత్తా చాటింది. దీనికి సంబంధించిన సర్టిఫికెట్ యుఐ గ్రీన్ మెట్రిక్ చైర్పర్సన్ నుంచి మెయిల్‌లో అందినట్లు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ఈ సందర్భంగా బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను అభినందించారు. ఇటీవల న్యాక్ ఎప్లస్ గ్రేడింగ్‌ను సాధించటంను కూడా గుర్తు చేశారు. మరింత అభివృద్ధి చేయటంలో కృషి చేయాలని ఉద్యోగులు, విద్యార్థులను కోరారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాట్మెంటన్ జట్టు ఎంపిక




ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని వివిధ కాలేజీలకు చెందిన క్రీడాకారులను సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాట్మెంటన్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 19నుంచి 24వరకు వీఐటీ యూనివర్శిటీ వెల్లూరులో జరుగుతాయని వారు తెలిపారు.

## సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీలక్ష్మిగణపతి ఆలయంలో మహా అన్నదానం



ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ సుబేదారి ఎక్సైజ్ కాలనీలోని సోమవార రోజున శ్రీ లక్ష్మిగణపతి దేవస్థానంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్శంగా ప్రత్యేక పూజలతో పాటుగా అశేషంగా కదిలి వచ్చిన భక్తజన సంద్రం మధ్య స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాద వితరణ స్వీకరించారు. ఆలయ కమిటీ ఈ మహాకార్యాని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్, అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధులు



ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ నంబేదారిలోని కేఆర్ నాగరాజు నివాసంలో హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్‌కి అన్ని వేళలా తన యొక్క సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, వేణు, శ్యాంసుందర్, రాములు నాయక్, లక్ష్మిప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఆర్చరి జట్టు ఎంపిక




ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :
కేయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులను సౌత్ వెస్ట్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీకి ఆర్చరీ స్త్రీ, పురుషుల జట్టును ఎంపికచేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలు ఈనెల 19నుంచి 23తేదీలలో గురువు కాశీ యూనివర్శిటీ బటిండాలో జరుగుతాయని తెలిపారు.

## సిఐ అంబర్ కిషోర్ఝూను మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు



ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కమీషనర్ కార్యాలయంలో సోమవారం సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు సిపిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు సీనియర్ సిటిజన్ల యొక్క సమస్యలను వివరించారు. పోలిస్ స్టేషన్ పరిధిలో హెల్ప్ డెస్క్‌ల ఏర్పాట్లపై ఫారం సభ్యులు సిపి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ సీనియర్ సిటిజం ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చంద్రమౌళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :
కేయూ ఫార్మసీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్‌ల శిబిరం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ పాల్గొని వాలంటీర్‌ల సేవలను అభినందించారు. సేవ ప్రతీ ఒక్క విద్యార్థి తన విద్యార్థి దశలో పాల్గొనే విధంగా కృషిచేయాలని అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో క్లీన్ అండ్‌గ్రీన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్, డీన్ ఆచార్య వై.నరసింహారెడ్డి, హాస్టేర్ డైరెక్టర్ ఆచార్య వై.వెంకయ్య, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య జె.కృష్ణవేణి, డాక్టర్ స్వరూపరాణి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శశిధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ సునిత, వాలంటీర్ పాల్గొన్నారు.



# ములుగులో విద్యాభివృద్ధికి జన్య పౌండేషన్ సేవలు అభినందనీయం

**కిట్‌ల అందజేతలో చొరవ చూపిన డీఈఓ జి.పాణిని, ఉపాధ్యాయులు రామయ్య గణిత ఫోరం జిల్లా ప్రతినిధి మధుసూదన్‌లు అభినందనీయులు**

**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క**

**ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలోని గ్రామీణ గిరిజన ప్రాంతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విజ్ఞాన వెలుగులు విరజిమ్ముటకు 48 పాఠశాలలకు రూ. 35 లక్షల విలువ చేసే గణిత, సైన్స్ ప్రయోగశాల కిట్ల్‌ను అందజేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జన్య ఫౌండేష్ వారి సేవలు అభినందనీయమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామాణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ములుగు జిల్లా విద్యాశాఖాధికారి ప్రాంగణంలో జన్య ఫౌండేషన్ సౌజన్యం, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని సమన్వయంతో నిర్వహించిన జన్య సైన్స్, గణిత ప్రయోగశాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డా. సీతక్క మాట్లాడుతూ వెనుకబడిన గ్రామీణ గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో గణిత, విజ్ఞాన శాస్త్ర నైపుణ్యాలను అభివృద్ధి చెందించుటకు ఈ ప్రయోగశాల కృత్యాలు ఎంతో ఉపయోగ పడతాయనిఆమె అన్నారు. జన్య ఫౌండేషన్ వారి సహకారంతో ములుగు జిల్లాలో విద్యార్థులకు కిట్స్ పంపిణీకి చొరవ చూపిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కందాల రామయ్య, గణిత ఫోరం ప్రతినిధులు ఏళ్ల మధుసూదన్, జనగాం బాబురావు, శ్రీనివాస్ రెడ్డిల కృషి అభినందనీయమని మంత్రి అన్నారు. ఇంకా జిల్లాలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో బీఈడీ, ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజి వంటి ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పి భవిష్యతులో ములుగు జిల్లా ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, అంతే కాకుండా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తానని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయుల కోసం జ్యోతిబా పూలే విద్యా భవన్ నిర్మాణానికి కృషిచేస్తానని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ జి. పాణిని మాటాడుతూ ప్రభుత్వం, పంచాయతీ రాజ్,



గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క సహకారంతో జిల్లాలో నాణ్యమైన విద్యను అందిస్తూ క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు విద్యా ఫలాలు అందించేలా శక్తి వంచన లేకుండా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సహకారంతో కృషిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ ప్రతినిధులు సురేంద్ర కుమార్, మిలన్ నేహాలు, రామక్రిష్ణ, తన్య, జిల్లా విద్యా కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్శం రాజు, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, రమాదేవి, డిసిఈబి కార్యదర్శి విజయమ్మ, సహాయ కార్యదర్శి యాసం విక్రం, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాస్, అనంతుల సురేందర్, సాంబయ్య, దివాకర్, డిఎన్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాప్ రెడ్డి, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, గణిత, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

# బాల సదనం భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

**ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద ఉన్న సఖి కేంద్రం ప్రాంగణం లో బాల సదనం నూతన భవనానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ములుగు ఏరియా ఆసుపత్రిలో బ్రెస్ట్ మిల్క ఎక్స్‌ప్రెషన్ పంప్స్ యూనిట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించి ఉపకరణాలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీ స్కీములను అమలు చేశామని, మహిళలు, ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు పెంచామని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు పెంచేలా, ప్రజలకు జవాబిదారితనంతో సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా, ఎని ్నకల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా పాలన అందిస్తామని ఆమె పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి మానవ సేవకు ఆస్కారం ఉన్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా ప్రాతినిథ్యం వహించడం తనకి ఎంతో సంతోషాన్ని కలిగించే విషయమని తెలిపారు. తల్లిదండ్రులు చనిపోయిన అనాథలుగా మారిన పిల్లలు, నిరాదారణకు గురువుతున్న పిల్లలు, ఇతర అవసరాలు కలిగిన 7 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు భోజనం తో కూడిన నాణ్యమైన వసతి కల్పించి వారిని ప్రయోజకులను చేసే



ఉద్ధేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇట్టి బాల సదనాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే రూ. 1 కోటి 35 లక్షలతో జిల్లాకు మంజూరైన బాలసదనానికి శాశ్వత ప్రతిపాదకన నూతన భవనం నిర్మించుట కోసం శంఖు స్థాపన నిర్వహించడం జరిగిందని అన్నారు. మనమంతా ఒక టీం మన ప్రజలకు భరోసా ఇవ్వాలి ఒక రోల్ మోడల్‌గా మనం ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా ఉండి పనిచేస్తూ ముందుకు సాగాలనే మిమ్మల్నీ అందరిని విజ్ఞప్తి చేస్తున్న ఎందుకంటే ఇక్కడే ఉన్నా వారు సరైనటువంటి తిండి లేక, అటవీ, గిరిజన ప్రాంతాలలో గిరిజనులు పేద పిల్లలకు రక్తహీనతతో బాధపడుతున్నటు వంటి వారికి మంచి పౌష్టికాహారం అందిస్తేనే పిల్లలు చదువు కోగలరన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో తమవంతు సంపూర్ణ సహకారం అందజేయాలని మంత్రి కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలు దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీలు అందే విధంగా అధికారులు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ములుగు సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన త్వరితగతిన అభివృద్ధికి అందరూ తమ వంతు పాత్ర పోషించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృదు ్ధల హక్కుల పరిరక్షణ, వారి సాధికారతే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చదువు పరంగా వివిధ అవసరాల్లో ఉన్న 15 మంది పిల్లలకి రూ. 1500 లు విలువగల స్కూల్ బ్యాగు, స్టడీ మెటీరియల్ తో కూడిన కిట్స్‌ను మంత్రి చేతుల మీదుగా అందించడం జరిగింది. అంగన్ వాడీ టీచర్లకు సరుకులు భద్రపరచడానికి అవసరమైన టేబుల్స్, నీటి బిందెలు మంత్రి పంపిణీ చేశారు. అదే విధంగా బదిరులైనా లబ్దిదారులకు 3 వినికిడి యంత్రాలు 4 జి స్మార్ట్ ఫోన్లు, దివ్యాంగులకు 2 రెట్రో ఫిట్టెడ్ మోటర్ సైకిళ్లు, అదే విధంగా 2 బ్యాటరీ తో నడిచే చక్రాల కుర్చీలు, 3 ట్రై సైకిళ్లు, 2 లాప్ టాప్‌లు మంత్రి సీతక్క అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, డి. వేణుగోపాల్, జడ్పీటీసీ పాయం రమణ, ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్య, డిడబ్ల్యూఓ ప్రేమలత, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్**

**ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆర్.డి.ఓ కె. సత్యపాల్ రెడ్డితో కలిసి జిల్లా



అదనపు రెవెన్యూ కలెక్టర్ డి. వేణు గోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజా వాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 20 దరఖాస్తులు రాగా, అందులో 9 రెవెన్యూ, 2 పెన్షన్, 9 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డా. అప్పయ్య, వెటర్నరీ డా. విజయ భాస్కర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కారో ్పరేషన్ అధికారి తుల రవి, సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి, డిఎం. రాములు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రామప్పలో మంత్రి డా. సీతక్క పూజలు

**పూర్ణకుంభ స్వాగతం పలికిన పూజారులు**

**బొకేలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రేస్ నాయకులు, అభిమానులు**

**వెంకటాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
ములుగు ఎమ్మెల్యేగా ఎన్నికై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా డా. దనసరి అనసూయ



సీతక్క బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా రామప్ప దేవాలయానికి ఆదివారం ఉదయం వచ్చి రామలింగేశ్వరుడికి పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన సీతక్కకకు రామప్ప ప్రధాన ద్వారం వద్ద కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బొకేలు అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె దేవాలయానికి చేరుకోగా ఈఓ బిల్ల శ్రీనివాస్, ఇన్ ్సపెక్టర్ బి. అనిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఆలయ పూజారులు సన్నాయి వాయిద్యాలతో పూర్ ్ణకుంభ స్వాగతం పలికారు. దేవాలయంలోని శ్రీ రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఆ తరువాత దేవాలయంలో సీతక్కకు శాలువాలతో దేవాలయం అధికారులు, పూజారులు శాలువాలతో సత్కరించారు. దేవాలయంలోని నంది మంటపంలోని నంది విగ్రహం వద్దకు వెళ్లి సీతక్క నమస్కరించారు. ఈ కార్యమ్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డిపిఓ వెంకయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మల్లాడి రాంరెడ్డి, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రాకర్ రెడ్డి, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యాం సుందర్ రెడ్డి, పల్లె జయపాల్ రెడ్డి, చక్రపు శ్రీనివాస్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్, లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, ఎంపీటీసీ బానోతు భాస్కర్, మత్స్య సహకారం సంఘం చైర్మన్ సాద శంకర్, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల మృతిపట్ల మంత్రి సీతక్క సంతాపం

**అయ్యప్ప స్వాముల మృతి భాధాకరం**

**రూ. 50 వేలు ఖర్చులకు పంపిన సీతక్క**

**అయ్యప్పల మృత దేహాలను కమలాపురం గ్రామానికి తీసుకు వచ్చేందుకు మంత్రి చొరవ**

**ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు ముగ్గురు భక్తులు సుబ్బయ్య నాయుడు, నర్రా సాంబయ్య, రాజులు శబరిమలై దర్శనం కోసం వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా తమిళనాడు లోని తేనె జిల్లాలో జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. వారి శవాలను అక్కడి నుండి కమలాపురం గ్రామానికి తీసుకు వచ్చేందుకు గాను ఖర్చుల నిమిత్తం రూ. 50 వేలు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క వారి కుటుంబ సభ్యులకు పంపించారు. అయ్యప్ప స్వాముల మృత దేహాలను స్వగ్రామం చేరే ్చ విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు ఆమె ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అక్కడి కలెక్టర్‌తో మాట్లాడే విధంగా మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల మృతి బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మంత్రి సీతక ్క తెలిపారు.

# రైతులపై అటవీ శాఖ అధికారుల దౌర్జన్యం

**-ముగ్గురు రైతులను చితకబాధిన వైనం -కర్రలతో దారుణంగా కొట్టిగా స్పృహకోల్పోయిన రైతులు -అటవికి సమీపంలో గుట్టపై రాళ్ళు తీస్తుండగా సంఘటన -నార్లాపురం ఊరి సమీపంలో జరిగిన దుర్ఘటన -క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎంకు తరలింపు -దాడిని తీవ్రంగా ఖండించిన ప్రజాప్రతినిధులు**





**మేడారం, ప్రభాతవార్త :**
రైతులపై అటవీ శాఖ అధికారులు దాడి చేసి దౌర్జన్యం చేసిన దుర్ఘటన కలకలం రేపింది. గ్రామస్తుల కథనం ప్రకారం ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం నార్లాపురం గ్రామంలోని కొందరు వ్యక్తులు ఇండ్ల నిర్మాణానికి గ్రామం సమీపంలోని అడవిలో గుట్టపై బేస్‌మెంట్ రాళ్లను తరలిస్తున్నారు. కూలీ కోసం అని వెళ్ళిన ముగ్గురు వ్యక్తులు రాళ్ళను తీస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని ఓ ముగ్గురు వ్యక్తులు పళ్ళపు వెంకటస్వామి, కంది దుర్గయ్య, కందిబాబులు గుట్టపైకి ఎక్కారు. రాళ్ళను తీస్తున్నారు. ఈ విషయం ఎవరి ద్వారనే తెలుసుకున్న ఫారెస్టు అధికారులు బైకులపై రాళ్ళు తీస్తే గుట్ట వద్దకు చేరుకున్నారు. ఇరువురి మధ్య మాట మాట పెరిగి గొడవకు దారి తీసింది. కోపోద్రికులైన అటవీ శాఖ అధికారులు ఈ ముగ్గురిని కర్రలతో చితకబాదారు. ఈ దెబ్బలకు తీవ్రంగా గాయపడిన ముగ్గురు వ్యక్తులు స్పృహ కోల్పోయారు. ఇద్దరికి కాళ్ళకు తగలగా మరొక వ్యక్తికి మోకాళుపై తగిలి విరిగింది. బాగా రక్తస్రావం జరగడంతో నడవలేకపోయారు. ఈ వ్యవహారాన్ని గమనించిన అటవీ శాఖ అధికారులు వెళ్ళిపోయారు. వీధి రౌడీల వలే వ్యవహరించి చితకబాధి దౌర్జన్యం చేశారని తెలిపారు. ఈ విషయం గ్రామస్తులకు తెలవడంతో సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన ముగ్గురిని గ్రామంలోకి చేర్చారు. వాళ్ళ దాడి అంబులెన్స్ ద్వారా వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఇద్దరు వ్యక్తులకు ఏమో పాదాలకు తీవ్రంగా గాయమైంది. మరొకరికి మోకాళుపై కొట్టడంతో పెద్ద ఎముక విరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తులందరూ చూసి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను అటవీ శాఖ అధికారులు చితకబాధడంపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారుల పాశవిక దాడులు ఇంకా పోకపోవడం లేదంటున్నారు. దెబ్బలు తగిలి తీవ్రంగా గాయపడిన ముగ్గురికి మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. నార్లాపురం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు రెడ్డిగూడెం, మేడారం గ్రామాలకు చెందిన మరికొందరు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# డీఈఓతో పాటు ఆ ఇద్దరు ఉపాధ్యాయుల నిబద్ధత

**రూ. 40 లక్షల గణితం, సైన్స్‌కిట్‌ల అందించడంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కందాల రామయ్య గణిత ఫోరం జిల్లా ప్రతినిధి ఏళ్ల మధుసూదన్ చొరవ కిట్‌ల పంపిణీలో జన్య ఫౌండేషన్‌కు విద్యాశాఖ నుండి అనుమతులు ఇచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని**







**ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా ములుగు జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులు ఏకంగా రూ. 40 లక్షలు విలువ చేసే గణితం, సైన్స్ కిట్లు పంపిణీ చేసేందుకు కృషి చేశారు. ఈ మేరకు డిఈఓ జి. పాణిని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కందాల రామయ్య, గణిత ఫోరం జిల్లా ప్రతినిధి ఏళ్ల మధుసూదన్ లను సాక్షాత్తు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క వారిని సభా ముఖంగా అభినందించింది. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లాకు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య గత కొద్ది నెలల క్రితం జన్య ఫౌండేషన్ వారి ఆహ్వానం మేరకు ఎస్ఆర్‌జి హోదాలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొంత మంది సంస్థ సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లకు శిక్షణ ఇచ్చే నిమిత్తం వెళ్లారు. వారు శిక్షణ ఇచ్చి గణితం, సైన్స్ కిట్లు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల పాఠశాలలకు ఇచ్చేందుకు తీర్మానించారు. ఈ క్రమంలో రామయ్య సారు అన్ని రకాల నిరుపేద విద్యార్థులు ఉన్న ములుగు జిల్లాలోని పాఠశాలలకు గణితం, సైన్స్ కిట్లను ఇవ్వాలని కోరగా, ఫౌండేషన్ వారు స్పందించి ఇచ్చేందుకు సమ్మతి ఒచారు. ములుగు జిల్లాలో మొత్తం సుమారు రూ. 40 లక్షలు విలువ చేసే కిట్లను ఇస్తామని ఫౌండేషన్ యాజమాన్యం పేర్కొంది. ఈ విషయాన్ని ములుగు జిల్లా గణిత ఫోరం ప్రతినిధి ఏళ్ల మధు సూదన్ కు రామయ్య సార్ తెలియజేయగా ఇద్దరు కలిసి ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని దృష్టికి తీసుకెళ్లారు. ఇంత మంచి గణితం, సైన్స్ కిట్లు పిల్లలకు ఎంత ఉపయోగకరంగా ఉంటాయని వెంటనే ఎడ్యుకేషన్ సెక్రటరీ నుండి అప్రోవల్ తీసుకున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోగా ఆమె వారిని అభినందించడంతో పాటు జన్య ఫౌండేషన్ వారితో మాట్లాడి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మహబూబాద్ జిల్లా పరిధిలోని గంగారం, కొత్తగూడ మండలాలకు సైతం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మంత్రి హోదాలో సీతక్క సోమవారం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కిట్లు పంపిణీ చేసి డీఈఓను, రామయ్య, మధు సూదన్ సార్‌లను అభినందించారు. ములుగు జిల్లాలోని విద్యార్థుల అభివృద్ధికి కృషిచేసిన డీఈఓతో పాటు ఆ ఇద్దరు ఉపాధ్యాయులను పలువురు అభినందిస్తున్నారు.

# మేడారం ట్రస్ట్‌కు కొత్త సారథి ..?

**-ఈ సారి కూడా పోటీ లేకుండానే ఏకగ్రీవానికి మొగ్గు -కొర్నిబెల్లి బుచ్చయ్య వంశంలో నాలుగవతరం వారసుడు -మళ్ళీ కామారాన్ని వరించనున్న ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పదవి -కొర్నిబెల్లి విష్ణుదొర ఎంపికకు దారులు సుగమం**



**మేడారం, ప్రభాతవార్త :**
కొంగు బంగారమైన కోటి మంది భక్తులకు వరాలిచ్చే సమ్మక్క సారలమ్మ ట్రస్ట్ బోర్డుకు కొత్త సారధి రాబోతున్నారు. గతంలో వలెనే కాకుండా ఈ సారి పోటీ లేకుండా ఏకగ్రీవానికే మొగ్గు చూపనున్నారు. జాతర మొదటి దఫాలో కొర్నిబెల్లి బుచ్చయ్య వంశంలో నాలుగవ తరానికి చెందిన వారసుడు రాబోతున్నట్లు తెలిసింది. అంతేకాకుండా జాతర ప్రారంభ దశలో 1929లో బ్రిటీష్ ప్రభుత్వ పాలనలో బ్రిటీష్ ప్రభుత్వం పంపిన దూతగా ఎమండరస్ ఆధ్వర్యంలో ద్వితీయ వారసులకే ఇవ్వాలని ఒప్పంద పత్రంలో ఆదేశాలు ఉన్నాయి. అంతేకాకుండా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాడ్వాయి మండలం కామారానికి చెందిన కొర్నిబెల్లి బుచ్చయ్య వంశంలో నాలుగవ తరానికి చెందిన విష్ణు దొరా ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా రేసులో ఉన్నట్లు శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి వచ్చినట్లు కూడా సమాచారం తెలిసింది. కొర్నిబెల్లి విష్ణు కాంగ్రెస్ పార్టీలో ఏటూరునాగారం మండలం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. అంతేకాకుండా ద్వితీయ వారసుడిగా చైర్మన్ పదవికి మొగ్గు చూపడం అన్ని వర్గాల ప్రజలు, గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ కామారం గ్రామాన్ని ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి వరించనుంది. ఇదిలా ఉండగా ఆనాడు జాతర కమిటీ అధ్యక్షులు కొర్నిబెల్లి బుచ్చయ్యతో కలిసి మరో ఇద్దరు పెద్దలు రాసిన ఒప్పంద పత్రంలో ఈ విషయం ఉన్నట్లు తెలుస్తుంది.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఘనంగా సుబ్రమణ్యేశ్వరస్వామి కళ్యాణం



**వెంకటాపురం(నూగూరు), డిశంబర్ 18, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో సోమవారం నాడు సుబ్రమణ్యేశ్వరస్వామి షష్టి పుర్సరించుకోని స్వామీవారి కళ్యాణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకోని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఆలయకమిటీ అద్వర్యంలో నిర్ణయించిన సమయానికి ఆలయ ప్రాంగణంలో స్వామీవారి కళ్యాణ మహోత్సావాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మద్య శాస్త్రోంగా అర్చకులు కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకి ఆలయకమిటీ వారి అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుబ్రమణ్యస్వామీ షష్టి కళ్యాణం కావడంతో శివాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది ఈకార్యక్రమంలో అర్చకులు రామశర్మ భక్తులు మడుగూరి వేణు, మంచన నరిసింహారావు, ధనపనేని వెంకటేశ్వర్లు, కోమ్మనావల్లి వెంకటేశ్వరరావు, జగర శివాజీ తదితరులు పాల్గోన్నారు

## ఈనెల 20,21,22 తేదీలలో జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో 14,15, సంవత్సరాల ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల బాల, బాలికలకు ఈనెల 20,21,22 తేదీలలో జిల్లా స్థాయి క్రీడ పోటీలు నిర్వహించబడుతాయని ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం సోమవారం పేర్కొన్నారు. ఇట్టి జాతీయ స్థాయి క్రీడలు ఏటూర్‌నాగారంలోగల కొమరం భీం మినీ స్టేడియంలో నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొమరం భీం మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ముందస్తు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ క్రీడలలో కబడ్డి, ఖో.ఖో , వాలీబాల్, చెస్, క్యారం, టెన్నికైట్, ఆర్చరీ, అథ్లెటిక్స్‌లో 11 అంశాలు ఉంటాయని తెలిపారు. స్పోర్ట్స్ ఆఫీసర్స్ యాలం ఆది నారాయణ, ఆలం శ్యామలత, పి. డి. వట్టం, వెంకటేష్, పితీ బిజ్జా, సునీత తదితరులు స్టేడియంను పరిశీలించిన వారిలో ఉన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా జాతీయ గుడ్డ సమన్వయ కమిటీ చైర్మన్‌గా ఆవుల చంద్రయ్య

**నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
ఉమ్మడి వరంగల్ జిల్లా జాతీయ గుడ్డ సమన్వయ గుడ్డ సమన్వయ కమిటీ చైర్మన్ (నేషనల్ ఎగ్ కో ఆడినేషన్ కమిటీ)గా ఏకగ్రీవంగా ఎన్నికైన నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి ఆవుల చంద్రయ్య, వైస్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ట్రెజరర్ రాజేశ్వర్‌రావులు ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి చైర్మన్ ఆవుల చంద్రయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : పీవో

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:

స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో సోమవారం ప్రజా గిరిజన దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు మండలాల నుండి గిరిజనులు తమ సమస్యలను వినతిపత్రాల ద్వారా పీవో అంకిత్ (ఐఏఎస్)కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని పీవో సంబంధిత సెక్టార్ అది. కారులను ఆదేశించారు. ములుగు జిల్లా, మంగపేట మండలంలోని వాడగూడెం గ్రామం లోని ఎ స్టీ కాలనీకి చెందిన వి. మల్లయ్య, విర. విర, కె. రాంబాబు మరియు ఇతరులు (రి.నెం. 138/ టి.ఎం) పిసా గ్రామ సభ నిర్వహించుటకు దరఖాస్తు చేసుకున్నారని పీవో తెలిపారు. అలాగే ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, పదిగాపూర్ గ్రామానికి చెందిన మైత శ్రీను తండ్రి లక్ష్మయ్య (టిఆర్ఎఫ్) ట్రైబల్ రిలీఫ్‌ఫండ్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా, ఏటూర్‌నాగారం మండలం, ఆకుల వారి ఘన్‌పూర్ గ్రామానికి చెందిన గొర్లబాలస్వామి తండ్రి సంతోష్ తన తండ్రి గత



ఐటిడిఏ పీవో వద్ద అటెండర్‌గా పనిచేస్తూ మృతి చెందారని కుటుంబ పోషణ కోసం నాకు డ్రైవర్ పోస్టు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ములుగుజిల్లా, తాడ్వాయి మండలం, కామారం గ్రామానికి చెందిన గొంది అరవింద్ కుమార్ తండ్రి నాగయ్య కిడ్నీలో మరియు ఊపిరి తిత్తులలో నీరు రావడం వల్ల మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సాయమై దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. రాజుపేట గ్రామనికి చెందిన కుర్సం వెంకటేశ్వర్లు, దుబ్బా కృష్ణ కుమారి, కె. ముత్తయ్యలు పిసా గ్రామ సభ నిర్వహించుకునేందుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ములుగు జిల్లా వాజేడు మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన పూనెం సరస్వతి తండ్రి శ్రీరాములు (లేటు) పెద్ద గొల్లగూడెం (రామ్‌నగర్) మరియు ఎక్కడైనా వర్కర్ పోస్టు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ములుగు జిల్లా , గోవిందరావుపేట మండలం, ఇప్పలగడ్డ గ్రామానికి చెందిని పూనెం దివ్య జ్యోతి తండ్రి శోభన్ తాను డిఫెన్స్ కోర్సు చేసేందుకు సివిల్స్ సర్వీస్‌లో ఐపిఎస్ కి కోచింగ్ తీసుకొని యుపిఎస్‌సి లో ఐపిఎస్ చేయాలను కుంటు న్నాని, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి సహక రించడం లేదని, సహాయం చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా, మంగపేట మండలం, కొత్తగూడెం గ్రామానికి చెందిన బి. మోహన్ రావు కె. సత్యవతి , ఎన్ శిరీష, మరియు ఇతరులు శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక, మొరం క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్స్ లిమిటెడ్ సహాయక సహకార సంఘం లిమిటెడ్ కత్తిగూడెం టిఎంసీ/ఎంఎల్‌జి/ డిసివో/ 2021/ 26 పిసా గ్రామ సభ నిర్వహించుట గురించి దరఖాస్తు చేసున్నట్లు పీవో అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపివో వసంతరావు, టిడబ్ల్యూ డిడి పోచం, ఎ స్‌వో రాజ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు లేనట్లేనా..?

మహబూబాబాద్,డిసెంబర్18,ప్రభాతవార్త

గత రెండు సంవత్సరాల నుండి జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు లేకుండా పనిచేస్తున్నారని వారికి అక్రిడిటేషన్ కార్డులు ఇక లేనట్లేనా అని పత్రికా విలేఖరి మధు అన్నారు. సోమవారం జిల్లా గ్రీవెన్స్‌లో సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది నుండి అక్రిడిటేషన్ కార్డల పంపిణీ దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం వలన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ప్రభుత్వ పరమైన సదుపాయాలు ఎమైనా ఉన్నా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు తప్పనిసరి అంటూ అక్రిడిటేషన్ కార్డులు మాత్రం పంపిణీ చేయడం లేదన్నారు. 239జీవో ప్రకారం 2022-24 సంవత్సరానికి ఒక మీడియా సంస్థలో పనిచేస్తూ మరో మీడియా సంస్థలో అక్రిడిటేషన్ కార్డులు పొంది పనిచేసే వారి కార్డులపై, రద్దు అయిన మీడియా సంస్థలో కార్డు పొందిన వారి కార్డులను పరిశీలించి రద్దు చేయాలని కోరారు. సంస్థ నడవకపోయినా తాను అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టులమని సంస్థ నుండి అక్రిడిటేషన్ ఉందని నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అడ్డుగా నిలుస్తూ తమ పని తాము చేసుకుంటూ అనేక వ్యవహారాల్లో కోర్టు కేసులు ఉన్నవారికి, ప్రైవేట్ వ్యక్తులు, మీడియాలో



పనిచేయని కిరాణా షాప్ వారికి, ప్రైవేట్ ఉద్యోగులకు, అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని వాటని పరిశీలించి వెంటనే రద్దు చేసి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు అందజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలో మాత్రమే 239జీవో ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం లేదని, కార్డు వెనుకబాగంలో ఉన్న నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం లేదన్నారు. కమిటీ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న అర్హులైన ఇంకా అక్రిడిటేషన్ కార్డు పొందని వారికి నూతన కార్డులు మంజూరు చేయాలని కోరారు.

# ఘనంగా పెన్షనర్స్‌డే



మహబూబాబాద్,డిసెంబర్18,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని ఎస్ఎస్‌విఎల్ ఫంక్షన్ హాల్లో ఉద్యోగ విరమణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెన్షనర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గొప్పదని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో సమాజంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. నేను మీరు చెప్పిన పాఠాల ద్వారానే ఈరోజు ఇంతటి వాడినైనానని గురువుల రుణం తీర్చలేనిదన్నారు. విద్యార్థులకు దిశానిర్ధేశం చేయడం వల్లనే ఈరోజు ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. ప్రభుత్వ పరంగా మీకు రావాల్సిన సౌకర్యాలను కల్పించ డంలో నా వంతు కృషిచేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేశ



భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క ఉపాధ్యాయునికే ఉందన్నారు. అనంతరం సంఘం ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. కాగా రిటైర్డ్ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. సత్కరించినవారిలో మండల అధ్యక్షుడు ఐ.రమ ణయ్య, కె.లక్ష్మినారాయణ, బి.వెంకటయ్య, రాములు, రామ చొక్క య్య చారి, సారమ్మ, విజయరావు, సాయిబ్రహ్మాచారి, ఖాదీర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోమయ్య, రత్నమాచారి, జనార్ధన్, వివిధ మండలాల రిటైర్డ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాన్సర్ స్కానింగ్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:

హనుమకొండ బస్టాండ్ సమీపంలోని పద్మాక్షి ఆలయం వద్ద బన్ను ఆరోగ్యదా సేవ సొసైటి, ఐఎంఏ వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాన్సర్ స్కానింగ్ క్యాంపును వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో టిపిసిసి కార్యదర్శి ఈవి. , కార్పొరేటర్లు తోట వెంక టేశ్వర్లు, జక్కుల రవీందర్, యాదవ్, సయ్యద్, విజయశ్రీ, రాజలి, సయ్యద్, రజాలి, మహమ్మద్ సమద్, పల్లకొండ సతీష్, సంగీత పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన యంపిడిఓలు

కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఐటీ టెక్నాలజీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల పాత్రం కీలకం అని, కావున అధికారులు కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు, మహ ముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కాటారం యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, మహదేవపూర్, పలిమెల యంపిడిఓలు ఎలేశ్వరం చంద్రశేఖర్, చల్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన నాయకులు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీక రించిన పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖ అధి కారులతో పాటు నేతలు, కార్య కర్తలు ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. టీఎస్ఆర్టీసి నుండి వీసీ సజ్జనర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు.

# క్రిస్మస్ పండుగకు ఏర్పాట్లు

మొదటి పేజి తరువాయి :

ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ వారి వారి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గౌరవప్రదంగా పండుగలు జరుపుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. సంబంధిత క్రైస్తవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి సన్నాహలు జరుగుతు న్నాయని, ప్రార్థన మందిరాల అలంకరణ, ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య, తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతీ నియోజకవర్గానికి వెయ్యి గిఫ్ట్‌ప్యాక్‌లు, క్రిస్మస్ విందుల నిర్వహణకోసం నిధులు మంజూరు చేసి నియోజకవర్గ, మండల స్థాయిలలో ప్రత్యేక అధికారులు నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా పండుగ నిర్వహించడానికి అన్నిచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, మూడు నియోజక వర్గాల క్రైస్తవ ప్రతినిధులు, రాజ్‌కుమార్, థామస్, మారెపాక బాల స్వామి, తహాసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్‌లో దరఖాస్తుల స్వీకరణ

**దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయండి**

**పరిష్కరించడంలో అధికారుల అలసత్వం**

**అసహనం వ్యక్తం చేసిన కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష**

*ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్*

ప్రజల నుంచి వినతులకు పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం





ప్రజా వాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా..ఇంజనీరింగ్ 19, హెల్త్ అండ్ శానిటేషన్ 5, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 8, టౌన్ ప్లానింగ్ 33, మొత్తం 65గా అధికారులు గుర్తించారు. గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో విభాగాల వారీగా ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ, పరిష్కరణ, పెండింగ్‌పై సమీక్షించి సమర్థవంతంగా పరిష్కరించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కరణపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందని, అందుకు అధికారుల నుంచి సిబ్బంది వరకు సరైన సమయంలో స్పందించకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ఈనెల 3వ శనివారం లోగా ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం జరగాలని తెలిపారు. వింగ్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని, పరిష్కారం పూర్తి అయిన తర్వాత పెండింగ్ నుంచి తొలగించాలన్నారు. త్వరలో ముఖ్యమంత్రి హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించనున్న దృష్ట్యా బల్దియాకు సంబంధించిన అన్ని విభాగాలకు చెందిన సమగ్ర సమాచారం 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు చేపట్టిన , కొనసాగు తున్న అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కమిషనర్‌లు అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్,



ఎస్‌ఈలు కృష్ణారావు, ప్రవీన్ చంద్ర, సిఎంహెచ్‌ఓ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టిపిఆర్ఓ రాజేష్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- ముఖ్య అతిథిలుగా హాజరైన వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు**

*ప్రభాతవార్త- సుబేదారి:*

హనుమకొండ జిల్లా మడికొండలోని ఐటి హబ్‌లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్(టిటిఏ) జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషం. ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్న 35 కంపెనీలు సుమారు 1500 నుంచి 2000 వరకు ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్‌లో ఉన్న క్వాడ్రంట్ టెక్నాలజీస్ సంస్థలో జాబ్‌మేళాలలో టెక్ మహీంద్రా, జెన్‌పాక్ట్ క్వాడ్రంట్ టెక్నాలజీస్, ప్రిమిర్ సాఫ్ట్‌వేర్, కారా, వన్ స్టాఫ్, టాటా స్త్రైవ్, అపోలో మెడ్ స్కిల్స్, వరుణ్ మోటర్స్, వీ3 టెక్ సొల్యూషన్స్ వంటి కంపెనీలు ఉద్యోగ అవకాశాలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే విద్యావకాశాలు





కల్పించడం జరిగింది. యువతలో నైపుణ్యాలకు వెలికి తీసేందుకు, యువతకు ప్రభుత్వం ప్రైవేటురంగ సంస్థల్లో స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు ఈ జాబ్ మేళాలు ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు, గుంటి కుమారస్వామి, ఎంపి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు పర్మార్ పింకేష్‌కుమార్, సుహాసినిలతో



కలిసి జిల్లా కలెక్టరన సిహెచ్. శివలింగయ్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో తరిగొప్పుల మండలం అక్కిరాజుపల్లికి చెందిన స్వరూప తాను నిరుపేద కుటుంబానికి చెందిన వారమని రెండుపడకలగది ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, రఘునాథపల్లి మండలం గబ్బెట మండలానికి చెందిన సంధ్య తన భర్త మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారని, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండకు చెందిన బొల్లం శారద తన భూమిని తాటిపోచయ్య, ఆగయ్య అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని, అట్టిపట్టాను రద్దుచేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. జనగామకు చెందిన ఎడ్ల లక్ష్మీ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణానికి చెందిన శేఖర్ తమ భూమిని అక్రమంగా పట్టాచేసి కబ్జాచేశారని, అట్టి పట్టాను రద్దుచేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట మండలం ఎద్దులగూడెం గ్రామానికి చెందిన రామచంద్రం తన భూమియొక్క సర్వేనంబర్ తప్పుగా నమోదుచేశారని అట్టి సర్వే నంబర్ మార్చగలరని దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈవిధంగా వివిధ విభాగాలకు చెందిన యాభై దరఖాస్తులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## ప్రజావాణీలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 41దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## ఈ సేవ కేంద్రాలను పరిశీలించిన కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



గ్రేటర్ వరంగల్ కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం సాయంత్రం గ్రేటర్ వరంగల్ పరిధిలోని కార్పొరేషన్ ద్వారా నిర్వహించబడు తున్న పలు ఈ సేవ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి కేంద్రాల్లో ఆన్లైన్‌లో సేకరిస్తున్న పన్నుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నక్కలగుట్ట కార్యాలయంలోని ఈ సేవ సెంటర్‌ను అశోక్ టాకీస్ ఎదురుగా గల ఈ సేవ సెంటర్‌ను అదేవిధంగా నయీమ్‌నగర్‌లో గల ఈ సేవ కేంద్రాలను కమీషనర్ సందర్శించి ఆయా కేంద్రాల ద్వారా సేకరిస్తున్న ఆస్తి పన్ను, నీటి చెత్త పన్ను, ట్రేడ్ లైసెన్స్ సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సేవా కేంద్రాల ద్వారా వివిధ పన్నులను ఆన్లైన్లో వసూలు చేయడం జరుగుతుందని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పౌర సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో పేటిఎం స్వైప్ మిషన్లను కొనుగోలు చేసి ప్రతి కేంద్రంలో రెండు మిషన్ల చొప్పున అందుబాటులో ఉంచుతామన్నారు.

## ప్రజా వినతులను పరిష్కారం చూపండి

**- బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ప్రజావినతులకు పరిష్కారం చూపాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు ఇంజనీరింగ్ 19, హెల్త్, సానిటేషన్ 5, ప్రాపర్టీ టాక్స్ 8, టౌన్ ప్లానింగ్ 33 మొత్తం 65 వినతులను స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమీషనర్‌లు అనిసుర్ రషీద్, రవీందర్‌యాదవ్, ఎస్‌ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్‌లింగం, డిప్యూటి కమీషనర్ కృష్ణారెడ్డి, టిపిఆర్ఓ రాజేష్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆయన నివాసంలో నియోజకవర్గ పరిధిలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారినుంచి వినతులు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో మాట్లాడి వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయవద్దని ఆయన సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేష్‌కుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సాగు, తాగునీరు, రోడ్ల మరమ్మతులు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు, జిల్లా ప్రజాపరిషత్, పురపాలక సంఘం ధాన్యంకొనుగోళ్లు , పరిశ్రమలు, ఎస్సీ, బీసీ వెల్ఫేర్ శాఖలపై పౌరసరఫరాలు తదితర శాఖలపై అధికారులతో సమీక్షించారు. వెంటనే సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమావేశంలో జనగామ ఎంపీపీ కళింగరాజు, జిల్లాపరిషత్ సీఈవో అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, సీపీఓ ఇస్మాయిల్, డీఎస్ఓ రోజారాణి, డీడబ్ల్యువో జయంతి, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ అధికారులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల)గా బాధ్యతలు స్వీకరించిన పర్మర్ పింకేశ్ కుమార్ లలిత్‌కుమార్ ఐఏఎస్‌ను సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, నాన్‌గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందచేసి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు కోర్నెలియస్, చంద్రమోహన్, తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ ప్రసారంలో అంతరాయం

*కొడకండ్ల, డిసెంబరు 18 (ప్రభాతవార్త) :*

ఈనెల 20న (బుధవారం) 220కెవి పడ్డేకొత్తపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుగునని అందుకుగాను విద్యుత్ ప్రసారంలో అంతరాయం కలుగునని మండల ఏఈ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కొడకండ్ల మండలపరిధిలోగల 33/11కేవి సబ్‌స్టేషన్ పరిధిలోని కొడకండ్ల, రామవరం, మొండ్రాయి, ఏడునూతుల సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాను 20వ తేదీన బుధవారం రోజున ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ ప్రకటన ద్వారా కోరారు.

## పత్తాలేని మున్సిపల్ అధికారులు..!

**-ఆర్‌డీఎంఏకు ఫిర్యాదుచేసిన కౌన్సిల్**

**ఫోరం జిల్లాఅధ్యక్షులు పాండు**

*జనగామ టౌన్, డిసెంబరు 18 (ప్రభాతవార్త) :*

జనగామ పట్టణంలో గత నెలరోజులుగా మున్సిపాలిటీ అధికారులు విధులకు హాజరు కాకపోవడం పట్ల జనగామ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షులు మారబోయిన పాండు హైదారాబాద్‌లోని తెలంగాణ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు సోమవారం ఒక ప్రకటన ద్వారా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం.. జనగామ పట్టణంలో ఉన్న మున్సిపాలిటీలో గత నెలరోజులుగా అధికారులు విధులకు హాజరు కావడం లేదని, ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగం, సానిటేషన్ విభాగంలో అధికారులు సకాలంలో విధులకు హాజరుకాకుండా వారి ఇష్టానుసారంగా కార్యాల యానికి వస్తున్నారని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో దాదాపు నెలరోజుల నుంచి ఇంటినిర్మాణ అనుమతుల కొరకు దరఖాస్తు చేసినా కూడా పట్టించుకోవడం లేదని, టౌన్‌ప్లానింగ్ అధికారిని ఫోన్‌లో సంప్రదించినా అందుబాటులో లేదని, దీనిపై సంబంధిత అదనపు కలెక్టర్ సుహాసిని కి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈవిషయంలో ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. జనగామ ప్రజలు గత నెలరోజులుగా కార్యాలయం చుట్టు తిరుగుతున్నా



పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, రెవెన్యూ అధికారి వద్దకూడా చాలా ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారివద్దనే పెట్టుకుని పట్టణ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, వీరిపైన కూడా తగిన చర్యలు తీసుకోవాలని, సానిటేషన్ విభాగానికి సంబంధించిన అధికారి లేరని, ఇక్కడ ఉన్న అధికారులను పనిచేయమని అడగ్గా వారు ఎలాంటి సనదన లేదని, జనగామ పట్టణం అంతాకూడా దుర్గంధంతో నిండి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. జనగామ మున్సిపాలిటీపై ప్రత్యేక చొరవచూపి ఇక్కడ ఉన్న అధికారులను అప్రమత్తం చేయాలని జనగామ ప్రజలకు పౌరసేవలు అందించాలని, అదేవిధంగా విధులకు హాజరు కాని అధికారులపై తగినచర్యలు తీసుకుని కొత్తవారిని పంపించగలరని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కలెక్టరేట్ ముందు ఆటోడ్రైవర్ల ధర్నా

**- ఉచితబస్సుప్రయాణం పథకం రద్దుచేయాలని డిమాండ్**

*జనగామ టౌన్, డిసెంబరు 18 (ప్రభాతవార్త) :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఆర్‌టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకంతో ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని వెంటనే ఈపథకం రద్దుచేయాలని జనగామ జిల్లా ఆటోడ్రైవర్ల యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జెరిపోతుల కుమార్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాకేంద్రంలో సోమవారం జిల్లాలోని 12మండలాలకు చెందిన ఆటోడ్రైవర్లు పెద్దఎత్తున పాల్గొని జనగామ చౌరస్తా నుంచి ఆటోలతో కలెక్టరేట్ వరకు చేరుకుని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఆర్‌టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకంతో ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని వెంటనే ఈపథకం రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా ఆటోడ్రైవర్ల పిల్లలకు ఫీజులు ప్రభుత్వమే భరించాలని, ప్రతి డ్రైవర్‌కు నెలకు రూ.15వేలు ఇవ్వాలని, ఇల్లులేని వారికి ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్‌లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వంలో ఆటోడ్రైవర్లకు ఆటోల బంధు పథకం అమలు చేయాలని తదితర డిమాండ్లతో నిరసన వ్యక్తంచేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని అన్నిమండలాలకు చెందిన ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## స్థేటస్కోరద్దు విషయంలో కలెక్టర్ నిర్లక్ష్యం వీడాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామశివారులో గల 174సర్వేనంబర్ పై ఉన్న స్టేటస్కోను ఎత్తివేసిన విషయంలో జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య నిర్లక్ష్యం చేస్తున్నాడని వెంటనే 174సర్వేనంబర్‌పై ఉన్న స్టేటస్కోను ఎత్తివేసి అట్టి భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో 174సర్వే నంబర్‌పై ఉన్న స్టేటస్కోను ఎత్తివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున పేదలతో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ పదిరోజుల్లో స్టేటస్కోను రద్దుచేయకుంటే పేదలను సమీకరించి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మండల నాయకులు పర్వతం నరసింహులు, వెంకటమ్మ, యాదగిరి, రాజవ్వ, బుచ్చవ్వ, బాలరాజు, యాదగిరి, నరేష్, కరుణాకర్, అర్జున, కవిత, యాదయ్య, శోభ, లక్ష్మీ, పద్మ, కలమ్మ, సుమలత, మల్లయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్రావణ్‌కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

*దేవరుప్పుల, డిసెంబరు 18 (ప్రభాతవార్త) :*



తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం, సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినందుకు గాను సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సోమవారం కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కె.శ్రావణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్, మండల సీనియర్ నాయకులు మానపల్లి మహేందర్, రెడ్డిరాజుల రమేష్, ధరావత్ కీమానాయక్, ధరావత్ తండా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధరావత్‌రవీందర్, దేవునిగుట్ట తండా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలి

*పాలకుర్తి, డిసెంబరు 18 (ప్రభాతవార్త) :*



పాల కుర్తి మండల కేంద్రంలో బడి బయట పిల్లలను గుర్తించ డానికి నిర్వహి స్తున్న సర్వేలో భాగంగా పాలకుర్తి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, పాలకుర్తి కాంప్లెక్స్ సీఆర్‌పీ లావుడ్యా కిషన్ ఆధ్వర్యంలో పాలకుర్తి గ్రామంలో సర్వే నిర్వహించారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండలంలోని నాలుగు పాఠశాలల సముదాయ ప్రాంగణాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాటు కాంప్లెక్స్ సీఆర్‌పీలు బడి బయట పిల్లల సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని గూడూరు పాలకుర్తి, ముత్తారం చెన్నూరు పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని బడి బయట విద్యార్థులను గుర్తించి వారిని బడిలో చేర్పించే బాధ్యత చేపట్టారు. ఈనెల 11నుంచి జనవరి 11వరకు నిర్వహించే బడి బయటి పిల్లల సర్వేను మండల నోడల్ అధికారి పోతుగంటినర్సయ్య పర్యవేక్షించారు. 5నుంచి 14సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా బడిలోనే నమోదు చేయాలని, వారిని బాల కార్మిక వ్యవస్థ నుంచి నిర్మూలించాలని ప్రతి విద్యార్థిని ప్రగతి పథంలో నడిపించాలంటే చదువు ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సర్వేలో విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుందని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో తమ పిల్లలను బడిలో చేర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు నరేష్, సునీత, సాంబయ్య, ఐఆర్పీలు ఇందిర విజయేందర్, తాడూరు రమేష్, అరుణ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాకాల సరస్సు పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

పాకాల ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సరిపడా నీరందిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్బి గెస్ట్‌హౌజ్‌లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నీటిపారుదల శాఖ అధికారులు రెవిన్యూ అధికారులు, ఆయాకట్టు రైతులతో, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల విజ్ఞప్తి మేరకు పాకాల సరస్సు ఆయకట్టుకు పూర్తి స్థాయి సాగునీరును అందించేందుకు తైబందిని ఖరారు చేయడం జరిగింది. నర్సంపేట నియోజకవర్గ రైతన్నలకు పెద్ద దిక్కుగా ఉన్న పాకాల సరస్సు క్రింద ఉండబడే రైతన్నలకు పూర్తి ఆయకట్టుకు సాగునీటిని అందజేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ప్రస్తుతం పాకాల సరస్సు ఉన్న 22.9 ఫీట్ల నీటితో పాటుగా దేవాదుల పైప్ లైన్ ద్వారా పాఖాల సరస్సులోకి నీటిని పంపింగ్ చేసి పూర్తి స్థాయిలో సాగునీటిని అందజేయడం కోసమై సీఈ విజయ్ భాస్కర్‌తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి చర్చించారు. పాకాల సరస్సు క్రింద ఉన్న ఐదు ప్రధాన కాలువల సంగెం కాలువ, జాలుబంధం కాలువ, తుంగబంధం కాలువ, పసునూరి కాలువ, మాటువీరారం కాలువ, అయిన ఈ ఐదు కాలవల ద్వారా పూర్తి స్థాయిలో ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయడం కొరకు నీటి పారుదల రెవిన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు రైతు సంఘాల ప్రతినిధులతో సాధ్యాసాధ్యాలపై చర్చించి అంతిమంగా పూర్తి స్థాయిలో ఆయకట్టుకు తైబందిని ఖరారు చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క పాఖాల పూర్తి ఆయకట్టుకు నీరు అందిస్తే ప్రతి రోజు 450 క్యూసెక్కులు సరస్సు నుంచి విడుదల చేయవలిసి వస్తుంది దేవాదుల పైపులైన్ ద్వారా ప్రతి రోజు రెండు మోటర్లు నడిస్తే 300 క్యూసెక్కుల నీటిని సరస్సులోకి చేరుతాయని అధికారులు వివరించడం జరిగింది. తద్వారా



పూర్తి స్థాయి ఆయకట్టుకు నీళ్లు అందించడానికి సాధ్యమైతుందని అన్నారు. కాబట్టి ఆయకట్టు క్రింద ఉన్న కాలువలను తక్షణమే మరమ్మత్తులు చేయవలిసిందిగా ఎమ్మెల్యేయ ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా రబి సాగుకు సంబంధించిన సాగునీటిని పాకాల సరస్సు నుండి జనవరి 5వ తేదిన కాలువలకు నీరు విడుదల చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఈఈ సల్మాన్‌రాజ్, డీఈ రమేష్‌బాబు, ఏఈలు ఖానాపురం ఎంఆర్వో, ఆర్డీవో కార్యాలయ ఏవో ఎంపిటిసిలు, మండల స్థాయి మాజీ ప్రజాప్రతినిధులు, ఐదు కాలువల ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి సంస్థపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

త్వరలో ఆర్టీసి ఉద్యోగులు శుభవార్త వింటారని, సీఎం రేవంత్‌రెడ్డి సంస్థపై ప్రత్యేక దృష్టి పెట్టారని స్థానిక నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం ఆర్టీసి నర్సంపేట డిపో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టిజేఎంయూ) డిపో సెక్రటరీ గొలనకొండ వేణు ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కలిసి నూతన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గెస్ట్‌హౌజ్‌లో శాలువాతో సత్కరం చేసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి త్వరలో ఆర్టీసి ఉద్యోగులు శుభవార్త వింటారని సీఎం రేవంత రెడ్డి, ఆర్టీసి ఉద్యోగులకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను తప్పకుండా నెరవేరుస్తారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ఆర్టీసి కార్మికులకు ఆదుకునేది పోయి ఒక్క రూపాయి జీతం పెంచకుండా అప్పుల పాలు చేసి అన్యాయం చేశాడని అన్నారు. పది సంవత్సరాల కాలంలో కేసిఆర్ ఆర్టీసిని నిర్వీర్యం చేసి, ఉద్యోగులు అదోగతి, పాలు చేశాడన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ఆర్టీసి ఉద్యోగులకు అంతా మంచే జరుగుతుందని వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, కందికొండ మోహన్, బొడిగ రాజు, రమాబాయి, బాదావత్ కాలు, మంద రాజు, బూర ప్రవీణ్‌కుమార్, ఎన్ఎస్.రావు, నర్సయ్య, పిఎస్ స్వామి, నామాల అశోక్, రంగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 33వ మహా అన్నదానంలో దివ్య పడిపూజ మహోత్సవం



**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు సోమవారం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 33వ మహా అన్నదానంలో దివ్య పడిపూజ దాత సైపా సురేష్ ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించగా పూజ నిర్వాహకులు ఆలయ అర్చకులు దేవిష్ మిశ్రా గర్భగుడిలో స్వామివారిని మండపంలోకి తీసుకురాగా దాత శిరస్సు పై ధరించి మాలదార స్వాముల శరణు ఘోషతో గజస్తంబం ముందు పడిమెట్ల పై స్వామివారిని ఆసీనులు చేయగా పైపా అంజమ్మ కీర్తిశేషులు సత్యం దంపతుల కుమారులు రేణుక సురేష్,సౌందర్య రవిలు 18 కళశాలపై గంగా పూలు పసుపు కుంకుమ అర్చనలతో స్వామివారి విగ్రహానికి నెయ్యి పాలు పెరుగు చక్కెర పంచామృతంతో అభిషేకాలు జరపగా పుష్పాభిషేకంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజ ఘనంగా నిర్వహించారు. మహాఅన్నదాతలుగా బానోతు వెంకన్న శ్రీలత లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్స్ మంగళారపేట దువ్వటి శ్రీలత గుండు బాబ్జిలు స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలాధార భక్తులకి దాతల బంధుమిత్రుల కుటుంబ సభ్యులు పలు గ్రామాల భక్తులకి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా, దోమకుంట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన చంద్రయ్యపల్లి గ్రామస్తులు



**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, ఓబీసీ మండల అధ్యక్షుడు ఉపసర్పంచ్ బాషబోయిన శ్రీను, గౌరవ అధ్యక్షులు ఎడెల్లి రాజిరెడ్డి, గ్రామ గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ బాషబోయిన రవి, గ్రామ పెద్దలు వరంగల్ ప్రవీణ్‌రెడ్డి, గ్రామ పెద్దలు పెద్ది మహిపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాపయ్య, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు భూషన కోటి, నలపాల ప్రభాకర్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు చిట్టి ప్రశాంత్, బాషబోయిన ఐలోని, ఎగే రమేష్, వంగ మొగిలి, సల్పాల శ్రీను, సొసైటి డైరెక్టర్ దరుగుల తిరుతి, మాజీ సర్పంచ్ దరుగుల సాంబయ్య, బరిగెల కుమారి, పేర్ల స్వామి, వీరమల్ల ఐలయ్య, సుంకరి రాజిరెడ్డి, పేర్లస్వామి, వంగ కొమురయ్య, క్యమిడి బిక్షపతి, బాషబోయిన రాములు, మామిడి రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

అనారోగ్యంతో మరణించిన నర్సంపేట ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ గద్దల అశోక్ మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూల మాల వేసి నివాలర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పరామర్శలో పెద్ది వెంట మున్సిపల్ చైర్ పర్సన్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని ఉమ్మడి ఎల్లయగూడెం చెరువు కొమ్ము తండా గ్రామంలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త భూక్య ఈర్యా మరణించారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆయన స్వగృహానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య రాందాస్, ఎంపిటిసి జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రమబాయ్, మైబుసింగ్‌రాథోడ్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య నర్సునాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్‌నాయక్, బాషబోయిన రమేష్, బాషబోయిన బిక్షపతి, వార్డు సభ్యులు భూకయ వస్త్రాం, భూక్య అరుణ, రవినాయక్, జయ బాబు, యువజన కాంగ్రెస్ నాయకులు లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ చట్టాలను సమర్థవంతంగా అమలు జరగాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు అట్రాసిటి కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్‌కుమార్ అన్నారు. చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్ చేరుకొని సోమవారం నూతన ఎస్ఐ శ్రీనివాస్‌ను కలిసి పూలబొకే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన దళిత గిరిజన మైనార్టీ పేద ప్రజలకు చట్టపరంగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. మహిళలపై జరుగుతున్న వేదింపులు, దాడులను అరికట్టాలన్నారు. ఇందుకోసం ఉన్నటువంటి చట్టాలను మరింత పటిష్టం చేయాలని ఎస్ఐ విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షురాలు గద్దం సుభద్ర తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎమ్మెల్యేను కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



భూపాలపల్లి నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన గండ్ర సత్యనారాయణ రావును తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శామ్యూల్ ఆధ్వర్యంలో పలు శాఖలలో పని చేస్తున్న జిల్లా గెజిటెడ్ అధికారులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరిచేందుకు అధికారుల సేవలు ఎంతో అవసరమని అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో రాష్ట్రంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని ముందంజలో నిలపాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ ప్రసిడెంట్ టి.శైలజ, విజయలక్ష్మి, వైస్ ప్రసిడెంట్ సంజీవరావు, సుధీర్ కుమార్, జాయింట్ సెక్రటరీ వి.శ్రీధర్, డి.సునీత, ఆర్.అవినాష్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ కళాకారులకు ఘనసన్మానం

జనగామ, డిసెంబరు 18 ప్రభాతవార్త :

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక కళాసంస్థ శ్రీశ్రీ కళావేదిక తాడేపల్లి గూడెంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక కళా ఉత్సవాలలో శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి లగిశెట్టి ప్రభాకర్‌కు సంస్థ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతులమీదుగా ఘనసన్మానం జరిగింది. నాట్యాచార్యులు ఉప్పలోజు కిరణ్‌కుమార్‌కు, మేజిక్ ఆనంద్‌లకు ఘనసన్మానం జరిగింది. జనగామ జిల్లా పెంబర్తి గ్రామానికిచెందిన కిరణ్‌కుమార్ నృత్యప్రదర్శన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో అంతర్జాతీయ సమన్వయ కర్త జాతీయ కన్వీనర్ కె.రమావతి ఆధ్వర్యంలో ఈనెల 16, 17న తాడేపల్లి గూడెంలో 30గంటల 30నిముషాల 30సెకండ్ల పాటు నిరవధికంగా ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక కళా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో 400మంది కవులు, కళాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. కవి సమ్మేలనం, సాహితీ చర్చలు, పౌరాణిక పద్యనాటకాలు, ఏకపాత్రాభినయాలు, నృత్యనాటికలు, కూచిపూడి నృత్యాలు, సాంఘిక నాటికలు, అనేకంగా ప్రదర్శనలు కన్నుల పండువగా జరిగాయి. కాగా, ఏపీ సాహిత్య అకాడమి చైర్మన్ పల్లంలోగల శ్రీ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరు కాగా, సంస్థ చైర్మన్ కత్తిమండ ప్రతాపన మాట్లాడుతూ ఇది 126వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం అని, మొత్తం వేయి కవి సమ్మేళనాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎక్కడో మారుమూలన ఉన్న కవులను వెలుగులోకి తీసుకరావడమే సంస్థ లక్ష్యం అన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోవాలి

**-రాజీ మార్గమే రాజ మార్గం**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**పి.నారాయణ బాబు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి




ఈనెల 30న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కారం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పి.నారాయణ బాబు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని డిఎల్ఎస్ఏ హాలులో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు మాట్లాడుతూ..న్యాయవాదులు సోదర భావంతో మెలగాలన్నారు. న్యాయవాదులు నిజాయితీగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరిస్తూ కక్షిదారులకు న్యాయం అందించినప్పుడు సమాజంలో వారికి గౌరవం పెరుగుతుందని అన్నారు. నియమ నిబంధనలను అనుసరించి న్యాయవాదులు కేసులు వాదించాలని జడ్జీ హితవు పలికారు. కక్షిదారులను రాజీ మార్గంలో నడిపించ కేసులను పరిష్కారం చేయాలని జడ్జీ వారికి సూచించారు. చిన్నచిన్న తగాదాలను పెద్దవిగా చేసుకొని ప్రజలు వారి జీవితాలతో వారే ఆడుకుంటున్నారని జడ్జీ వాపోయారు. రాజీమార్గాన్ని ఎన్నుకోవడం ద్వారా విలువైన సమయం వృధా కాదని, డబ్బులు కూడా పొదుపు అవుతాయని అన్నారు. భార్యభర్తల మధ్య వచ్చే తగాదాలను పెద్దవి చేసుకోకూడదని జడ్జీ అన్నారు. కోర్టులకు ఎక్కి విడాకులు తీర్చుకుంటే నష్టమే తప్ప లాభం ఎం ఉండదని అన్నారు. భారతీయ వివాహ వ్యవస్థకు అందరూ లోబడి జీవించాలని కోరారు. కావున 30న జరుగబయే జాతీయ లోక్ అదాలత్‌లను పెద్ద ఎత్తున పరిష్కారం చేసుకునే అవకాశం ఉన్నదని, ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేసులను రాజీ మార్గంలో నడిపించడంలో న్యాయవాదులు తమవంతు కృషి చేయాలని జడ్జీ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ఫ్రీ లిటిగేషన్స్, ఎలక్ట్రీసిటీ, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకులోన్ తగాదాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కరించబడతాయని కావున ప్రజలు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపనీలు, ఆర్టీసీ కార్పోరేషన్, చిట్‌ఫండ్ కంపనీల వారు లోక్‌అదాలత్‌ను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, డిసాస్టర్ మానేజ్మెంట్ సంబంధించిన కేసులు ప్రతిరోజు పరిష్కరించబడతాయన్నారు. కావున కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకోవాలని, కాలాన్ని వృధా చేసుకోకుండా సమస్యల్ని పరిష్కరించుకోవాలని జడ్జీ తెలిపారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసు అంతిమ తీర్పులుగా ఉంటాయన్నారు. ఇలాంటి వాటికి అప్పీల్ కూడా ఉండదాన్నరు. ఇంతకుముందు కోర్టుఫీజు చెల్లించిన యెడల తిరిగి ఫీజులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనీయర్ సివిల్ జడ్జీ కే.జయరాం రెడ్డి, జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్.రామచంద్ర రావు, అడ్వోకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగడాల ఆనందరావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరన రేగుల రాకేష్, పిపిలు విష్ణువర్ధన్ రావు, రఫీక్, ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సీ కౌన్సెల్ మెరుగు రవీందర్, కంప అక్షయ, గార్లపాటి ప్రియాంక, న్యాయవాదులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# పైరవీ సంఘాలకు బుద్ధి చెప్పాలి

భూపాలపల్లి, డిసెంబర్18, ప్రభాతవార్త



సింగరేణిలో గత 10 సంవత్సరాలుగా యాజమాన్యంకు అనుగుణంగా వ్యవహరిస్తూ పైరవీ సంఘంగా కొనసాగిన సంఘాలకు ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఐఎన్‌టియుసి సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ కాంపల్లి సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద సోమవారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో నాయకులు మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా కొనసాగిన టీబీజీకేఎస్, ఏఐటియుసిలు సింగరేణిలో ప్రవేటీకరణ ప్రోత్సహించారని, కేవలం ఆయా సంఘాలు కార్మికుల సమస్యలను వదిలేసి పైరవీలకు పరమితం అయ్యాయని ఆరోపించారు. కరోనా సమయంలో కార్మిక నేత ఆక్సిజన్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసి కరోనాతో బాధపడుతున్న వారికి స్పెషల్ లీవులను సాధించిపెట్టడం జరిగిందని అన్నారు. సింగరేణి కార్మికులకు రావాల్సిన పిఎల్ఆర్ బోనస్, లాభాల వాటా, దసరా అడ్వాన్స్ వంటి డబ్బులను ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేసి 750 కోట్లను ఎన్నికల్లో వాడుకునేందుకు ప్రయత్నాలు చేయగా జనక్‌ప్రసాద్ అడ్డుకున్నారని అన్నారు. సింగరేణి సంస్థ బిఐఎఫ్ఆర్‌కు వెళ్లిన క్రమంలో ఐఎన్‌టియుసి అడ్డుకుందని, బొగ్గు బ్లాకుల ప్రవేటీకరణను సైతం ఐఎన్‌టియుసి పోరాటాల ఫలితంగా అడ్డుకోవటం జరిగిందని అన్నారు. సింగరేణి కార్మికులకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించటం జరిగిందని, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపిస్తే తప్పకుండా అమలు చేస్తామని వారు ప్రకటించారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, రఘుపతిరెడ్డి, నాయకులు వేణుగోపాల్‌యాదవ్, ఏబూసి ఆగయ్య, మంద సంపత్, రత్నం సమ్మిరెడ్డి, రాజేష్‌ఠాకూర్, నాగరాజు, మదుకర్‌రెడ్డి, హుస్సేన్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి గెలిస్తేనే సింగరేణి భవిష్యత్

**ప్రవేటీకరణకు వ్యతిరేకంగా**

**పోరాడిన ఘనత ఏఐటియుసిదే**

**కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి**

**రాజ్‌కుమార్**

భూపాలపల్లి, డిసెంబర్18, ప్రభాతవార్త



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపిస్తే సింగరేణికి భవిష్యత్ ఉంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనిలో సోమవారం ఫిట్ కార్యదర్శి పి శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో రాజ్‌కుమార్ మాట్లాడారు. సింగరేణిలో నూతన గనుల రానందున రాబోవు రోజుల్లో సింగరేణిలో పనిచేస్తున్న యువ కార్మికుల భవిష్యత్ అందకారంగా ఉంటుందని అన్నారు. సింగరేణిలో ప్రవేటీకరణను ప్రోత్సహిస్తూ కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రవేటీకరణ మూలంగా కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి ఏరియాల్లో అనేక గనులను మూసివేసే పరిస్థితి నెలకొందని, రాబోయే రోజులలో ఏఐటియుసి ఆధ్వర్యంలో నూతన గనుల కోసం మెనిఫేస్టోను పెట్టడం జరిగిందని, ప్రభుత్వ మెడలు వంచి సాధించుకుంటామని అన్నారు. ఏఐటియుసిని గెలిపిస్తే కార్మికులకు సొంతింటి పథంకంతో పాటు బొగ్గు వెలికితీసే పనులను సింగరేణి కార్మికులకు అప్పగించుటకు పోరాటం చేస్తామని వెల్లడించారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిపించాలని రాజ్‌కుమార్ కోరారు. ఈ సమావేశంలో నాయకులు జి శ్రీనివాస్, మాతంగి రాంచందర్, తోట రాంచందర్, రవికుమార్, చంద్రమౌళి, కృష్ణమూర్తి, కుదుదుల వెంకటేష్, రాజన్న, సత్యనారాయణ, రాంబాబు, గణేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్స్ కోసం ఉద్యమిస్తాం



మరిపెడ,డిసెంబర్18,(ప్రభాతవార్త)

పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని దీనిని తిరస్కరించాలని చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాడుతామని ఆల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సీతారాం అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పెన్షనర్స్ పితామహుడు నకరా జయంతి సందర్భంగా ఘనంగా పెన్షనర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుగులోతు అరుణరాంబాబులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో సీతారాం మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని అవలంబిస్తుందని ఆరోపించారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, గత 11సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వానికి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి నవీన్‌కుమార్, ఎంపిడివో ధన్‌సింగ్, ఎంపిపి అరుణరాంబాబులు హాజరుకాగా వై.రామ్మూర్తి, జి.వెంకట్‌రెడ్డి, రాములమ్మ, వెంకటయ్య, లింగయ్య, కె.వీరయ్య, అశోక్‌రెడ్డి, గోడిశాల వీరయ్య, వెంకటాచారి, కొమరయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఫాస్టర్



మహబూబాబాద్,డిసెంబర్18,(ప్రభాతవార్త)

ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ నుండి భూక్యా మురళినాయక్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సోమవారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఫాస్టర్ సంపత్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుపాలని ఏసుక్రీస్తు కృప ఎమ్మెల్యేకు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఏసయ్య ఆశీస్సులతో రాష్ట్రంలోనే మహబూబాబాద్ నియోజకవర్గం ఏసుక్రీస్తు దీవెనలతో అభివృద్ధిలో మొదటిస్థానంలో ఉంటుందని అన్నారు. ఆయన వెంట 24వ వార్డు కాంగ్రెస్ నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్, శంతన్‌రామరాజు తదితరులు ఉన్నారు.

## అవయవ దానం చరిత్రలో నిలిచిపోతుంది -అవయవదానం చేసిన స్వతంత్ర్య సమరయోధుడు రామస్వామి కుటుంబికులు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్18,(ప్రభాతవార్త)

మానవుడు చేసే అవయవదానంతో ఒక ప్రాణం నిలుస్తుందని మహబూబాబాద్ మెడికల్ కాలేజ్ వైద్యుడు వేముల భరత్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లాలోని కురవి మండలం నెరడ గ్రామానికి చెందిన స్వతంత్ర్య సమరయోధుడు పోతుగంటి రామస్వామి మరణించగా అతని కుటుంబ సభ్యులు అవయవదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఈ ప్రాంతంలో జరిగిన పోరాటంలో పాల్గొని తాను మరణించిన అనంతరం తన భౌతికకాయాన్ని మెడికల్ కాలేజికి ఇవ్వడానికి ముందుకు రావడం వెనుక ఉన్న ఆశయం గొప్పదని అన్నారు. ఆయన ఎంచుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా మరణాంతరం తమ అవయవాలను మెడికల్ కాలేజికి ఇవ్వాలని కోరారు. తద్వారా మెడికల్ కాలేజి విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకొని సమాజ సేవ చేయడానికి ఉపయోగపడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్‌రెడ్డి, మెడికల్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ మౌనిక, స్వాతంత్ర్యసమరయోధుల సంఘం జిల్లా ప్రతినిధులు సింగు రమేష్, రవీంద్రగుప్తా, ముత్తిలింగం, శరత్‌కుమార్, హేమచందర్, ఉపేందర్‌రెడ్డి, మహేశ్వర్, వెంకన్న, జనాబాయి, కృష్ణచైతన్య, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు అమలు చేయడంలో పాలకులు విఫలం



మరిపెడ,డిసెంబర్18,(ప్రభాతవార్త)

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు రైతుబంధు ఎకరానికి రూ.15వేలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చెయడంలో విఫలం అయ్యారని బిఆర్ఎస్‌వి నాయకుల ప్రవీణ్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం సాధ్యంకాని హామీలు ఇచ్చారని వాటిని అమలుపరుచక పోవడం వారి విజ్ఞతకే వదిలేయాలన్నారు. ఈ రోజుకు కూడా ఎకరం ఉన్నవారికి పూర్తిగా రైతుబంధు పడలేదని, ఎకరానికి రూ.7500ఇస్తామని చెప్పారని కనీసం రూ.5వేలకు కూడా దిక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, శ్రీనివాస్, వంశీ, శివ, సేవ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మునీర్ ఎంపిక



మరిపెడ,డిసెంబర్18,(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మరిపెడ సెయింట్ అగస్టీన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్.కె మునీర్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ దీన, వ్యాయామ ఉపాధ్యాయుడు సుమన్‌లు తెలిపారు. సోమవారం జిల్లాలోని కురవి మండలకేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో 14సంవత్సరాల బాలుర విభాగంలో మునీర్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో స్థానం దక్కించుకున్నాడన్నారు. త్వరలో జనగామ జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి పాల్గొంటారని తెలిపారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించడం అభినందించదగిన విషయమన్నారు. మునీర్‌ను అభినందించిన వారిలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ షీనాటోమ్, వైస్‌ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రాన్సీ సిస్టర్లు జోస్విన్, టిన్సీ, జ్యోతిష్, ఆగ్నస్, స్టాఫ్ సెక్రటరీలు ప్రసాదరావు, రాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు అంతరాయం

మరిపెడ,డిసెంబర్18,(ప్రభాతవార్త)

మండలకేంద్రంలో ఈ నెల 20వ తేదీ బుధవారం రోజున ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని మరిపెడ విద్యుత్‌శాఖ ఏడిఈ లోకనాథ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 220కెవి వడ్డెకొత్తపల్లి సబ్‌స్టేషన్‌లో బే ఎక్స్‌టెన్షన్ మరామత్తులు జరుగుతున్నందున దంతాలపల్లి, నర్సింహులపేట, మరిపెడ మండల విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## వీరభద్రస్వామిని దర్శించుకున్న మానుకోట మున్సిపల్ చైర్మన్



కురవి,డిసెంబర్18,(ప్రభాతవార్త)

మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామివారిని సోమవారం మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట గోపాల్‌జవార్, ప్రకాష్, స్వాములు తదితరులు ఉన్నారు.

## స్వాముల అన్నదానానికి మాజీ మంత్రి చేయూత



కురవి,డిసెంబర్18,(ప్రభాతవార్త)

కురవి ఆలయంలో నిర్వహిస్తున్న స్వాముల అన్నదాన కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ సోమవారం రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నుండి శబరిమలకు మహాపాదయాత్ర చేస్తున్న స్వాములు సంగెం నాగరాజు, వేమిశెట్టి సంతోష్, కన్నం గురుమూర్తి, రాకేష్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. మహాపాదయాత్ర క్షేమంగా సాగాలని, ఈ ప్రాంత ప్రజలందరి తరుపున మొక్కులు చెల్లించాలని మంత్రి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గురుస్వాములు బాదె నాగన్న, ఐలి నరహరిలు మాజీమంత్రికి అయ్యప్పస్వామి ప్రసాదాన్ని అందజేశారు.

## పేదలు వేసుకున్న గుడిసెలకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి



కురవి,డిసెంబర్18,(ప్రభాతవార్త)

సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వమే పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గుడిసెవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. గత ప్రభుత్వం 10సంవత్సరాలుగా పేదలకు ఇండ్లస్థలాలు, ఇండ్లు ఇవ్వకుండా తత్సారం చేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి అండగా సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పేదలకు స్థలాలు క్రమబద్ధీకరించి ఇండ్లు సాధించేవరకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, బూర్గుల కృష్ణ, సుంకరి వీరన్న, బాబు, యేసుమని, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్‌పై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

తొర్రూరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త

డిబిఎం 59 కెనాల్ మీద అక్రమంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని సోమవారం విద్యార్థి సంఘాల జేఏసీ,వెలికట్ట గ్రామస్తుల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని పీఎస్ఆర్ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జేఏసీ నాయకులు బందు మహేందర్ మాలోత్ సురేష్ బాబు,సిద్దులు,మాట్లాడుతూ గత నాలుగు ఐదు నెలల నుండి విద్యార్థి సంగాల ఆధవ్యంలో సంబందిత అధికారులు ఏఈ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితం లేదని అన్నారు.గత పది ఏళ్ల బిఆర్ఎస్ సర్కార్‌లో ఇష్టాను సారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి పేదలను ఇబ్బందులు పెట్టిన సందర్బం చూశామని నేడే ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూమలు విముక్తి కావాలని అన్నారు.డిబిఎం 59 కెనాలి కాలువ కుడివైపున 44 ఫీట్లు ఉండాల్సిన భూమి 24 ఫీట్లకే పరిమితమైందని మిగతా భూమి దాదాపు ఒక ఎకరం పాటు దారిని పోనుగోటి సోమేశ్వరరావు



కబ్జా చేయడం జరిగింది అని అన్నారు.సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు దారి కబ్జాకు గరు అయ్యింది అని తెలిసిన కూడా చర్యలు తీసుకోవడంలో చోద్యం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పోనుగోటి సోమేశ్వరరావు మీద క్రిమినల్ కేసులను నమోదు చేసి అటువైపుగా దారిని తీయాలని రైతలు వేడుకుంటున్నారని అన్నారు.కబ్జా చేసిన వ్యక్తి మీద చర్యలు తీసుకోకుండ అట్టి విషయం తెలియజేసిన వారిపైన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నాయకులు అన్నారు. పాఠశాల విద్యార్థులు కాలువలో పడకుండా పాఠశాల బౌండరీ లోనే కంచెను వేసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు శుక్రవారం లోగా చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘ నాయకులే అక్రమంగా నిర్మించి నటువంటి కంచెలను,పాఠశాల ప్రవేశ ద్వారాన్ని తొలగిసా ్తరని అయినప్పటికి అధికారులు పట్టించుకోకపోతే రైతులను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యమంలో గ్రామస్తులు బందు వెంకన్న,యాసారపు మల్లేష్,బంధు యాకయ్య విద్యార్థి సంఘ నాయకులు సాయి కిరణ్, హరీష్, గణేష్,ప్రణయ్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త

నూతనంగా ఏర్పడిని కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న అన్నారు.సోమవారం తొర్రూరు డివజిన్ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తొర్రూరు,పెద్దవంగర మండలాల అసంఘటిత కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కార్మికుల పట్ల వివక్షత చూపుతూ కార్మిక హక్కులను కాలరాసిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగిందని ఈ ప్రభుత్వంలోనైనా అసంఘటిత కార్మికుల హక్కులను హరించకుండా కార్మిక పక్షపాతిగా కొనసాగుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు పాటుపడే విధంగా నూతన ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి చట్టాలను అమలు చేయాలని ఆయన కోరారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ





రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వానికి రెండుసార్లు అధికారం కట్టబెడితే కారుణ్య నియామక హక్కును హరించి గ్రామపంచాయతీ కార్మికులతో రాజకీయ నాయకులు,పెద్ద ఉద్యోగుల సొంత పనులను చేయించుకుంటూ నిజాం నిరంకుశ ప్రభుత్వానికి దీటుగా వెట్టి చాకిరి చేయించుకున్నారని విమర్శించారు.ఈ ప్రభుత్వంలోనైనా ఇటాంటి వాటికి స్వస్తి పలికి కార్మికులను వారి హక్కులను పరిరక్షించాలని అన్నారు. లేనియోడల ప్రభుత్వంపై అసంఘటిత కార్మికలందరినీ ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ,పెద్దవంగర మండల కన్వీనర్ రపోపలు వీరన్న,భవన నిర్మాణ సంఘం నాయకులు ఐలయ్య,తిమ్మిడి రవి, వెంకటేశ్వర్లు, వెంకన్న,బిక్షం,నక్క మహేందర్,ౕ ఎయింటర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు నాగరాజు, సతీష్,గనీ,జలీల్,ప్రైవేటు ఎండీ నజీర్,పి శ్రీనివాస్,కడియం ప్రవీణ్, నరేష్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సభ్యులు రామస్వామి ,శ్రీకాంత్,సిఐటియు నాయకులు ఇతర రంగాల నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు

తొర్రూరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త

పట్టణంలోని యతి రాజారావు పార్కులో గత రెండు రోజులు కొనసాగుతున్న అండర్ -17రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు సోమవారం ముగిశాయి.ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో కొనసాగిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.బాలుర విభాగంలో వరంగల్ విజేతగా నిలవగా,ఆదిలాబాద్ ద్వితీయ స్థానంలో కరీంనగర్ తృతీయ స్థానంలో నిలిచాయి.బాలికల విభాగంలో నిజామాబాద్ జట్టు విజేతగా నిలవగా,రన్నరప్‌గా కరీంనగర్,తృతీయ స్థానంలో వరంగల్ జట్లు నిలిచాయి.విజేతలకు ఎస్జీఎఫ్ఐ రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్,జిల్లా క్రీడా కన్వీనర్ చెదుపల్లి ఐలయ్య,ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్ర ప్రతినిధుల చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు.చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్‌లో 2024 జనవరి 2 నుంచి 6వా తేదీ వరకు జరిగే జాతాయ స్థాయి బేస్బాల్ పోటీలకు 16 మంది చొప్పున బాలురు,బాలికలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర పరిశీలకులు గంగా మోహన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు.రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు.క్రీడా ధ్రువపత్రాలు ఎంతో విలువైనవని,ఉన్నత విద్య నభ్యసించేందుకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల నిమిత్తం ప్రభుత్వం 2 శాతం క్రీడా కోటా వర్తింప చేస్తుందని తెలిపారు.క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు ప్రేమ్,జలగం రఘువీర్,శంకరయ్య,ముఖర్జీ,ఉస్మాన్,శ్రీనివాస్,ఆయా జిల్లా క్రీడాకారులు,కోచ్‌లు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వాములు కుటీర నిర్మాణానికి భూమి పూజ

నర్సింహులపేట,డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్పస్వాములు కుటీర నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వాములు యాదగిరి, కనుకం మదు,మాట్లాడుతూ.....ప్రతి సంవత్సరం అయ్యప్పస్వాములు పూజలు నిర్వహించుకునుటకుగాను సరైన కుటీరం లేక ఇబ్బంది ఎదుర్కొనటం జరిగిందని,నేడు అయ్యప్పల సమిష్టి కృషితో నిర్మాణం చేపట్టుకోవడం జరుగుతుందన్నారు.నిర్మాణానికి సహాకరించాలన్నారు. అయ్యప్ప స్వాములు విక్రమ్,గణేష్ కుమార్, విజయ్, రమేష్, వెంకటరెడ్డి, రవి కుమార్,మహేష్,అనీల్,నరేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన భూపాల్‌రెడ్డి

పెద్దవంగర,డిసెంబర్18,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్‌పార్టీకి చెందిన నూతన ఎమ్మెల్యేగా అనుమాండ్ల యశస్వినిఝాన్సీ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ చీఫ్ ఆర్గనైజర్, సేవాదళ్ అధ్యక్షుడు ఎడవెల్లి భూపాల్‌రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ఇనుగుర్తి,డిసెంబర్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని హైస్కూల్ పేద విద్యార్థులకు సోమవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి స్వంత ఖర్చులతో నోటు పుస్తకాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉన్నత విద్యనుభ్యసించడానికి విద్యార్థులకు తనకు తోచిన సహాయంగా గత 10 సంవత్సరాలుగా అందచేస్తున్నామన్నారు. ఎచ్ఎం రూపారాణి,పిఈటి కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు యాకయ్య,దేవేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

పెద్దవంగర,డిసెంబర్18,ప్రభాతవార్త



మండలం లోని బొమ్మకల్ గ్రామంలో పశుసంవర్ధకశాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో పశువైద్యాధికారులు బి.రాజ శేఖర్ సోమవారం ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరం నిర్వహించగా ఈ శిబిరాన్ని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సభ్యులు తొర్రూరు పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన పాడిపశువులకు గర్భకోశవ్యాదులకు చికిత్స చేసి ఉచితంగా మందులను పంపిణీ చేసి కృత్రిమ గర్భధారణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాడిరైతులు గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలన్నారు. పశువుల అభివృద్ధి కోసం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆడ దూడెలు పుట్టేవిధంగా సేమన్‌ను అందజేస్తున్నామని అట్టి సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు విజయడైరీ మేనేజర్ వెంకటనారాయణ, మాజీ ఎంపిటిసి పసులేటి వెంకటరామయ్య, గోపాలమిత్ర సూపర్‌వైజర్ అనిల్, ఎల్లయ్య, గోపాలమిత్రులు యాకుబ్‌పాషా, మధు, మురళికృష్ణ, మిల్క్‌సెంటర్ ఇంచార్జ్ రంగయ్య, రైతులు కుర్ర సమ్మయ్య, రామ్మూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం ధరల తగ్గింపుపై రైతుల ఆగ్రహం

**కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో ఆందోళన**

**శాంతపరచే ప్రయత్నం చేసిన పోలీసులు**

**కేసముద్రం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

అన్నదాత ఆగ్రహించాడు...తాము పండించిన ధాన్యానికి రోజుకో ధర మారుస్తూ వ్యాపారులు తమను నష్టాలపాలు చేస్తున్నారంటూ మండిఎ డ్డారు...వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యం అమ్ము కునేందుకు వచ్చిన రైతులు ఒక్కసారిగా వ్యాపారులు ధాన్యం ధరను తగ్గించడంతో ఆవేశంతో ఊగిపోయారు. వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోనే ఆందోళనకు దిగారు. ఈ సంఘటన కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం చోటు చేసుకుంది. ఇక్కడి వ్యవసాయమార్కెట్‌లో ధాన్యం ధర తగ్గించి ఖరీదు చేస్తుండడంతో మార్కెట్‌కు ధాన్యం తెచ్చిన రైతులు ఒక్కసారిగా ధ్వజమెత్తారు. నాలుగు రోజులుగా మార్కెట్‌కు ధాన్యం పెద్ద మొత్తంలో వస్తుండడంతో ధాన్యం ధరలు తగ్గించారని రైతులు ఆందోళనకు దిగారు. కొంతమంది రైతులు తెచ్చిన ధాన్యానికి రూ.3350 ధర పెట్టగా చాలా మంది రైతులు ధాన్యంతో మార్కెట్‌కు రావడంతో సోమవారం 2300 నుండి 2800 వరకే ఖరీదు చేసినట్లు రైతులు తెలిపారు. అయితే ఒకే రకమైన ధాన్యానికి వేరు వేరు ధరలు పెట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నించారు. దీనిపై మార్కెట్ అధికారులను నిలదీసారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు. విషయం



తెలుసుకున్న ఎస్ఐ తిరుపతి తన సిబ్బందితో మార్కెట్‌కు చేరుకొని రైతులతో మాట్లాడారు. వారిని శాంత పరిచేందుకు విఫలయత్నం చేసారు. చివరికి మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. రైతులందరికీ తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ధర పెట్టిన రైతులకు మంగళవారం మద్దతు ధర ఇప్పిస్తామని రైతులకు నచ్చచెప్పడంతో వారు తమ ఆందోళనను విరమించుకున్నారు.

# భ్రూణహత్యల నివారణకు కృషి చేయాలి

**గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

భ్రూణ హత్యల నివారణకు అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలని, తమతమ ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణతో ఆడ పిల్లల రక్షణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ కోరారు. గూడూరు ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లతో సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో సిడిపిఓ మాట్లాడారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కలిగించే నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలు సూచనలు జారీ చేసారు. బాలికలను రక్షించి వారిని చదివించాలనే అంశాన్ని విస్తృతంగా వారి తల్లిదండ్రులకు వివరంచాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులుగా ఉన్న గర్భిణీలు, నూతనంగా వివాహం చేసుకున్న జంటలకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆడపిల్లల రక్షణ విషయంలో వారికి అవగాహన కలిగించాలన్నారు. భ్రూణ హత్యలకు



సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా ఉన్నతాధికారుల ధృష్టికి తీసుకురావాలన్నారు. భ్రూణ హత్యల నివారణకు సంబంధించి గ్రామసభల్లో అంగన్‌వాడీ టీచర్లు తమ గళం వినిపించాలని కోరారు. ఈ సందర్భంగా బేటీ బచావో-బేటీ పడావో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కేంద్రం నుండి వచ్చిన అధికారులతో పాటు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాల సవరణ వేగవంతం చేయాలి

**గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాల సవరణను బిఎల్‌ఓలు వేగవంతం చేయాలని తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం బిఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో మాస్టర్ ట్రైనర్స్‌తో పాటు తహసిల్దార్ పలు సూచనలు జారీ చేసారు. ఓటర్ల జాబితాల్లో ఉన్న తప్పులను సవరించి పొరపాట్లు లేని ఓటర్ల జాబితాలను సిద్ధం చేసేందుకు బిఎల్‌ఓలు ఏకాగ్రతతో పని చేయాలని కోరారు. ప్రధానంగా జనవరి 1, 2024 వరకు 18 సంవత్సరాలు పూర్తి



చేసుకున్న యువతీయువకులందరూ ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. వలసలు వెళ్లిన, చనిపోయిన, అందుబాటులో లేని వారి పేర్లను జాబితాల్లో తొలిగించాలన్నారు. నమోదులు, మార్పులు, చేరు ్పల కొరకు వచ్చిన ధరఖాస్తులను బిఎల్‌ఓ యాప్ ద్వారా అపలోడ్ చేయాలని కోరారు. జనవరి 6న జాబితాల ముసాయిదా (డ్రాఫ్ట్) ప్రకటన ఉంటుందని, దీనిపై 22 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, ఆ తర్వాత ఇంటింటి సర్వే నిర్వహించాల్సి ఉంటుందని బిఎల్‌ఓలకు సూచించారు. ఈ ప్ర క్రియంతా పూర్తయిన తర్వాత ఫిబ్రవరి 8న తుది ఓటర్ల జాబితాల ప్రకటన ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా తమకు అందాల్సిన వేతనం ఇంకా అందలేదని, ఓటర్ల జాబితాల సవరణలో తాము పాల్గొనబోమని బిఎల్‌ఓలు నిరసన వ్యక్తం చేసారు. అయితే త్వరలో వేతన మొత్తాలు బిఎల్‌ఓల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయని అధికారులు నచ్చజెప్పారు. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్స్ దొంతోజు ఓంకార్, ప్రవీణ్, మధు, శ్రీధర్ పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన నాయకులు



**గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రిగా భాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ములుగు నియోజకవర్గానికి విచ్చేసిన డాక్టర్ ధనసరి అనసూర్యసీతక్కను మండలానికి చెందిన వివిధ విభాగాల నాయకులు వేరువేరుగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు, కన్వీనర్ ఈసం సుధాకర్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన ఆదివాసీ సంఘాల నాయకులు ఆమెకు మొక్కలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వాసం ఆనంద్, నాయకులు పడిగె నాగేశ్వర్‌రావు, ఊక శంకర్, బొల్లి సారయ్య, విసి దొర, తాటి సునీల్, మంగయ్య, సుధాకర్, గోపి, నాగరాజు ఉన్నారు. ఇదిలా ఉండగా గూడూరు



కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు బొల్లికొండ మధు, నరేష్‌రెడ్డి, వీరస్వామి, వాంకుడోతు కొమ్మాలు, చీరబోయిన కుమార్, కిషన్ పాల్గొన్నారు.

# టిడబ్ల్యుటియు అధ్యక్షుడు సురేందర్‌కు సన్మానం

**కొత్తగూడ డిసెంబర్ 18 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం(టీడబ్ల్యూటియు) అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వజ్జ సురేందర్ ను మండలంలోని వేలుబెల్లి గ్రామపంచాయితీ జీపీఎస్ తండా పాఠశాల ఉపాధ్యాయులు సుంచ్చ సారయ్య, బుచ్చిరాములు సోమవారం ఆదే గ్రామానికి



చెందిన వజ్జ సురేందర్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆయన కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

# గూడూరు వార్త

**గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం**

# శిథిల దశలో పశువైద్యశాల భవనం

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**కొత్తగూడ డిసెంబర్ 18 ప్రభాతవార్త**



కొత్తగూడ మండల కేంద్రంలోని పశువైద్యశాల శిథిల దశకు చేరి అందులో ఉండలేని పరిస్థితులు ఉన్నప్పటికీ సంవత్సరాల తరబడిగా పట్టించుకున్న వారు లేకుండా పోయారు. ఫలితంగా ఇటు పశువైద్యాధికారులు, అటు రైతులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. శిథిల దశకు చేరిన భవనానికి మరమ్మతులు చేయడమో..లేక కొత్త భవనం నిరి ్మంచే దిశగానో చర్యలు చేపట్టాల్సిన ప్రజాప్రతినిధలు, అధికారులు ధృష్టి సారించకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి చందంగానే ఉండిపోతున్నది...గత ప్రభుత్వంలో పట్టించుకోకపోయినా కనీసం ఈ ప్రభుత్వంలోనైనా పశువైద్యశాల భవన నిర్మాణం చేపట్టాలని మండలానికి చెందిన పశుపోషక రైతులు కోరుతున్నారు. ములుగు ఎమ్మెల్యేగా మరోమారు గెలిచిన సీతక్క ఈసారి మంత్రి కావడంతో ఈ భవనానికి మోక్షం కలుగుతుందని గొర్రెల, మేకలు, కోళ్ళు, ఆవులు, గేదలు పోశించే రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శిదిలైమైన భవనాన్నికి టెండర్లు వేసి మళ్లీ వాటిని క్యాన్సల్ చేసుకుంటూ గత ప్రభుత్వం వచ్చిందని పశువైద్యశాల వైదుడు అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ప్రభుత్వం పంపించిన మందులు బిల్డింగ్‌లో దాచిపెడితే వర్షానికి బిల్డింగ్ లోపల నీరు కురిసి మందులు తడిచేవి అని, కనీసం డాక్టర్ కూర్చోవడానికి కూడా ఉండేది కాదని చెట్లకింద కూర్చోని వచ్చే పశువులకు చికిత్స చేస్తూ చాలా ఇబ్బంది పడుతూ ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కొత్తగూడలో పశువైద్యశాల భవన నిర్మాణం చేపట్టాలని ములుగు నియోజకవర్గ పాంచాయితీ రాజ్‌శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ను మండల పశుపోషక ప్రజలు కోరుతున్నారు.

# రవికుమార్.. నోరు అదుపులో పెట్టుకో..

**బిఆర్ఎస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు తారాసింగ్**

కేసముద్రం, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మానుకోట మాజీ ఎమె ్మల్యే శంకర్‌నాయక్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూసూ ్త ఊరుకోరని, బానోతు రవికుమార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు బానోతు తారాసింగ్ అన్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మానుకోట అణువణువున శంకర్‌నాయక్ చేసిన అభివృద్ధి ఉందని, మానుకోటలో దళారులకు చోటు లేకుండా, అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చేస్తే దీనిని జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు ఏకమై పనిగట్టుకొని శంకర్‌నాయక్‌పై బురదజల్లుతున్నారని ఆరోపించారు. ఇతర పార్టీలకు అమ్ముడుపోయి తమ నైజాన్ని చాటుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్‌లోనే ఉంటూ పార్టీ సిద్ధాంతాలను, కెసిఆర్ మాటలను గౌరవించని కొంతమంది పార్టీ గురించి నీతులు పలకడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అక్రమ వసూళ్లకు పాల్పడి బ్లాక్ మెయిలర్లుగా వ్యవహరించినవారు కూడా శంకర్‌నాయక్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వీరి గురించి మానుకోటలో ఎవరిని అడిగినా చెపుతారన్నారు. తన పదేళ్ల అధికారంలో మానుకోట నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిన శంకర్‌నాయక్‌పై చేసిన ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలన్నారు. ఇప్పటికైనా శంకర్‌నాయక్‌కు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో వీరునాయక్, భీమా, శంకర్, రమేష్, మహేందర్,



# ప్రజా వినతులను పరిష్కరించాలి

మహబూబాబాద్,డిసెంబర్18,(ప్రభాతవార్త)

ప్రజావాణిలో ప్రజలు అందజేసే వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజలను పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా గూడూరు మండలం దస్రుతండాకు చెందిన గుగులోతు మోహన్ తన భూమికి చెందిన పట్టా పుస్తకంలో తన ఫొటోకు బదులుగా తన బార్య ఫొటో వచ్చిందని పాసుపుస్తకంలో ఫొటో మార్చి ఇవ్వాలని కోరారు. బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన చాట్ల ముత్తమ్మ తన పేరుపై పట్టాపాసు పుస్తకం జారీ అయిన



తర్వాత తనకు గల భూమి అటవికి సంబందించినదని 1బి పహాణిని రైతుబంధు నిలిపివేశారని మరల సర్వే చేయించి తగు న్యాయం చేయాలని కోరారు. డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన వై.పవన్ కుమార్ నాగపూర్ నుండి అమరావతి ఎన్.హెచ్ 163 హైవేలో మా గ్రామంలోని తన సర్వేనెంబర్ 481/1/1లో ఎకరం 20గుంటల భూమి పోతుందని నష్టపరిహారం జాబితాలో తన పేరు లేదని విచారణ చేపట్టి జాబితాలో పేరు ఉండేలా చూడాల న్నారు. ఈ గ్రీవెన్స్‌సెల్‌లో 50 దర ఖాస్తులు వచ్చాయని వాటిని వివిధ శాఖలకు పరి ష్కారం కోసం ఆదేశించామన్నారు. ఈ గ్రీవెన్స్‌లో లోకల్‌బాడీస్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్‌డిఏ సన్యాసయ్య, జిల్లా వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా..

మొదటి పేజి తరువాయి :

దివ్యాంగుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమాధికారి ఈ.నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ స్టేడియంలో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన క్రీడల ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దివ్యాంగులు క్రీడల్లో పాల్గొని, సాధారణ వ్యక్తులకు ఏమాత్రం తీసిపోమని నిరూపించారని అన్నారు. దివ్యాంగులు జీవితంలో ఉన్నతంగా ఆలోచించి, అభివృద్ధి చెందాలని, దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు ఉద్యోగాల్లో కల్పించిన కోట ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ..క్రీడలతోనే దివ్యాంగుల్లో మానసిక స్థైర్యం పెంపొందుతుందని, ప్రతి సంవత్సరం ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. దివ్యాంగుల జిల్లా స్థాయిలోనే కాక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలాన్నారు. దివ్యాంగులు రాణించడానికి ఏరంగాన్ని ఎంచుకున్న తమ సపోర్ట్ అందిస్తామని అన్నారు. జిల్లాలో త్వరలోనే దివ్యాంగులకు సదరం క్యాంపులు ఏర్పాటు చేస్తామని, ఫెన్సింగ్ రాని వారికి ఫెన్సింగ్



మంజూరయ్యేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమానికి ముందు దివ్యాంగులకు ఏర్పాటు చేసిన క్రీడలను ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దాట్ల శ్రీను, వివిధ దివ్యాంగుల కమిటీ అధ్యక్షులు కుమారస్వామి, వంశీకృష్ణ, నర్సింగారావు, వంగ నర్సయ్య, జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్, జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు, భూపాలపల్లి సీడిపిఓ అవంతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, బాలరక్షా భవన్, సఖి, డిహెచ్ఈడబ్ల్యు, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ప్రజావాణి వినతులు త్వరగా పరిష్కరించండి

### వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య
### శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంతో వ్యయ ప్రయాసలను అధిగమించి వరంగల్ జిల్లా కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి స్వీకరించిన వినతులు మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడేలతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతుల స్వీక రించారు. నేటి ప్రజావాణిలో 65 దర



ఖాస్తులు రాగా పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలకు సంబంధించి ఎక్కువగా వచ్చాయని ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖ అధి కారులకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్క రించాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ శాఖలలో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో వేగవంతంగా పరిష్కరించాలని, పరిష్కరించ లేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తు దారుడికి రాతపూర్వకంగా తెలపాలని, అలాగే ఒకే సమస్యలకు పలుమార్లు ప్రజావాణికి రాకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో నర్స ంపేట ఆర్డీఓ కృష్ణవేణి, వరంగల్ ఆర్డీఓ వాసు చంద్ర, జిల్లా పరిషత్ సిఈఓ రాంరెడ్డి, డిఆర్డీఓ



సంపత్‌రావు, వివిధ శాఖల జిల్లా అధి కారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దర ఖాస్తులను పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్క రించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి



కార్యక్రమంలో జిల్లా లోని పలు మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్య లపై కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, మహేందర్ జీలకు వినతి పత్రాలను అందించారు. ప్రజా వాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండ లాల నుంచి 95 మంది ప్రజలు వివిధ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రజా వాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
### -లక్ష్మారెడ్డిపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

గణపురం, డిసెంబర్ 18, (ప్రభాతవార్త)



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ రెడ్డి ఆధ్వర్యంలో వరికొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు వరిధాన్యంలో తేమశాతం లేకుండా చూడాలని తెలిపారు. క్వింటాల్ గ్రేడ్ ఏ ధాన్యానికి 2203, కామన్ ధాన్యాన్ని 2183రూపాయల ధరను నియమించారు. రైతుల ధాన్యం దళారుల నుండి నష్టం ఏర్పడకుండా, ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఈఓ ప్రణయ్, బీసీసెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వీరమల్ల సంపత్ రెడ్డి, గణపురం సొసైటీ వైస్ ఛైర్మన్ సిరిగినేని బాబురావు, విజయ్, భిక్షపతి, రైతులు కుమారస్వామి, హమాలి సంఘం ఒద్దుల రాంరెడ్డి, రామిరెడ్డి, వీరారెడ్డి, జైపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామ్‌రెడ్డి, మల్లారెడ్డి, రత్నాకర్ రెడ్డి, తాళ్లపల్లి రవి, మాధవరెడ్డి, మొగిలి శంకర్ పాల్గొన్నారు.

# మంత్రిని కలసిన డియంహెచ్‌వో

మహబూబాబాద్,డిసెంబర్18,(ప్రభాతవార్త)



ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి మంత్రి పదవి స్వీకరించిన సందర్భంగా ధనసరి అనసూయ(సీతక్క)ను ములుగులో మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి అంబరీష సోమవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట వద్దబోయిన శ్రీనివాస్, డిపియం రుక్సుద్దిన్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

హన్మకొండలోని పలు ప్రభుత్వ హాస్టల్స్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హనుమకొండ రాంనగర్‌లోని బీసీ వెల్ఫేర్ బాలసముద్రంలోనే సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, జులైవాడలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఆకస్మికంగా తనఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులు, సంక్షేమ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చలికాలం కావడంతో బ్లాంకెట్లు ఉన్నాయా. వేడి నీళ్లు ఇస్తున్నారా అని విద్యార్థులను అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లలో ఉంటున్న విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని హాస్టల్ వెల్ఫేర్ అధి కారులను సూచించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ డీడీ జి.రాంరెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డిడి పరుశు రాములు తదితరులు పాల్గొన్నారు.

